జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
హనుమకొండ | మహబూబాబాద్ | జయశంకర్ భూపాలపల్లి | ములుగు | జనగాం
మంగళవారం 18,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 8



## మహాశివరాత్రికి ఏర్పాట్లను పూర్తి చేయాలి

- మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ: జిల్లా కలెక్టర్ ప్రావిణ్య




### తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన మహనీయుడు
## రాష్ట్రాన్నే సాధించిన సాధకుడు కేసీఆర్

- మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్...



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి :** భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా భారత రాష్ట్ర సమితి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో...

వివరాలు 2లో..




## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద
- మార్చి 5 నుండి 25 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు

వివరాలు 2లో..





## రోజురోజుకి అడుగంటిపోతున్న భూగర్భ జలాలు

- నివేదిక వెల్లడించిన భూ గర్భ జల శాఖ



**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో భూ గర్భ జలాలు రోజు రోజుకి అడగంటుతున్నాయి. వాతావరణంలో నెలకొన్న మార్పులతో జనవరి నెల నుండి ఎండలో తీవ్రమయ్యాయి. ఫిబ్రవరి నెలలో ఎండలు మరింత తీవ్రతరమై గ్రామాల్లో వ్యవసాయ బావులు, కుంటల్లో నీరు అడగండి పోతున్నాయి. ఇప్పటికే చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొంది. ఏప్రిల్, మే నెలలో ఎండలు మరింత తీవ్రతరమై అడుగు జలాలు పూర్తిగా ఇంకిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. రాష్ట్రంలో భూగర్భ జల మట్టాలు వేగంగా పడిపోతున్నాయి .

వివరాలు 2లో..

## కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన ఎంపీ రవిచంద్ర

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది ..

వివరాలు 2లో..



# మహాశివరాత్రికి ఏర్పాట్లను పూర్తి చేయాలి

**-మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ: జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి.**
మహాశివరాత్రి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి ఉత్సవాలపై దేవాదాయ, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్, ఆర్టీసీ, విద్యుత్, ఆర్ అండ్ బి, అగ్నిమాపక, వైద్య ఆరోగ్యశాఖ, తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ దేవాలయాలైన హనుమకొండలోని శ్రీ రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయం తో పాటు మడికొండలోని శ్రీ మెట్టు రామలింగేశ్వర స్వామి ఆలయాలలో మహాశివరాత్రి ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ మహాశివరాత్రి నేపథ్యంలో ఆలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని, విద్యుత్తు సరఫరా లో ఎలాంటి అంతరాయం లేకుండా ఆ శాఖ అధికారులు మున్సిపల్ అధికారులతో కలిసి సమన్వయంతో పని చేయాలన్నారు. శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలని, అదేవిధంగా మహిళా భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఎక్కువ గనుక మహిళా పోలీస్ సిబ్బంది ఎక్కువగా ఉండేటట్టు చూసుకోవాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఆలయాలలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఆలయాలలో బ్యారికేడింగ్ ఏర్పాటు చేయాలన్నారు. 24 గంటల పాటు పారిశుద్ధ్య నిర్వహణ చేయాలని, పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

**మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్ల ఆవిష్కరణ...**

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వైవి గణేష్, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులతో పాటు వేయి స్తంభాల గుడి ప్రధాన అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, ఇతర వేద పండితులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటిన ఎంపీ రవిచంద్ర

**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా ఎంపీ రవిచంద్ర బంజారాహిల్స్ లోటస్ పాండ్ పార్కులో సోమవారం ఉదయం 3 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో



గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందని వివరించారు. సుమారు 500పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని ఎంపీ వద్దిరాజు ప్రస్తుతించారు. గోదావరి-కృష్ణా జలాలను అనుసంధానం చేసి బీడు భూములను ఆకుపచ్చగా తీర్చిదిద్దారని, సస్యశ్యామలం గావించారని, 30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరవేశారన్నారు. హరితహారం, మాజీ ఎంపీ సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ద్వారా 300కోట్లకు పైగా మొక్కల్ని నాటి పచ్చదనాన్ని, అడవులను బాగా పెంచడం జరిగిందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. ఈవిధంగా కేసీఆర్ ప్రతి ఏటా తన పుట్టినరోజులు ఘనంగా జరుపుకుంటూ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో జీవించాలని, తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని ఎంపీ వద్దిరాజు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ గారు జిందాబాద్",హ్యాపీ బర్త్ డే,"లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ లాంగ్ లివ్, జై కేసీఆర్ జైజై కేసీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గుండ్లపల్లి శేషగిరిరావు, జెన్నాయికోడే జగన్మోహన్,యాదయ్య యాదవ్, జెన్నాయికోడే చంద్రశేఖర్, బొమ్మరాతి వేణుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కేసీఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఎంపీ రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కేసీఆర్ గారిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.15

# తెలంగాణను అన్నపూర్ణగా మార్చిన మహనీయుడు

**- రాష్ట్రాన్నే సాధించిన సాధకుడు కేసీఆర్.. - మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్...**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17, ప్రజా జ్యోతి :**

భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు, తెలంగాణ స్వరాష్ట్ర సాధకుడు, ఉద్యమ నేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా భారత రాష్ట్ర సమితి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పలు ప్రాంతాలలో కేకులు కట్ చేసి సోమవారం రోజున పలు కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా ఫాతిమా చౌరస్తాలోని మదర్ థెరిస్సా విగ్రహం మొక్కలు నాటారు. పలువురికి మొక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీ నారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు సుంచు కృష్ణ, ఇమ్మడి రాజు కుమ్మరి కోటి లింగం, దువ్వ కనక రాజు, హరినాథ్, రంజిత్, తాళ్లపెల్లి రమేష్, ప్రభాకర్, జానకి రాములు, వెంకన్న, పుల్లయ్య, రాంచందర్, పరుశురాములు, షఫీ, సాంబయ్య , అనిల్, శ్రీకాంత్ చారి, భరత్, మహమూద్, రఘురాం, హరి, శేఖర్, కిట్టు, శ్రీనివాస్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# రోజురోజుకీ అడుగంటి పోతున్న భూగర్భ జలాలు

**- నివేదిక వెల్లడించిన భూ గర్భ జల శాఖ**

**వరంగల్ బ్యూరో, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో భూ గర్భ జలాలు రోజు రోజుకి అడగంటుతున్నాయి. వాతావరణంలో నెలకొన్న మార్పులతో జనవరి నెల నుండి ఎండలో తీవ్రమయ్యాయి. ఫిబ్రవరి నెలలో ఎండలు మరింత తీవ్రతరమై గ్రామాల్లో వ్యవసాయ బావులు, కుంటల్లో నీరు అడగండి పోతున్నాయి. ఇప్పటికే చాలా గ్రామాల్లో తాగునీటి సమస్య నెలకొంది. ఏప్రిల్, మే నెలలో ఎండలు మరింత తీవ్రతరమై అడుగు జలాలు పూర్తిగా ఇంకిపోయే ప్రమాదం ఉందని నిపుణులు చెప్తున్నారు. రాష్ట్రంలో భూగర్భ జల మట్టాలు వేగంగా పడిపోతున్నాయి . ఎండాకాలం ఇంకా మొదలవక ముందే బోర్లలో నీళ్లు ఇంకిపోతున్నాయి. యాసంగిలో బోరుబావుల కింద సాగుచేస్తున్న పంటలకు నీటి కోసం కట కట తప్పని పరిస్థితి కనిపిస్తోంది. డిసెంబర్ నెలలో 6.7 మీటర్ల లోతున ఉంటే, జనవరికి 7.46 మీటర్ల లోతుకు భూగర్భ జలాలు చేరాయి. ఒకటే





నెలలో 0.74 మీటర్లకు భూగర్భ జలాలు పడిపోవటంతో తీవ్ర ఆందోళన నెలకొంది. ఇంకా పూర్తిగా ఎండలు పెరిగితే పరిస్థితులు ఏ విధంగా ఉంటాయో అని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. 156 మండలాల్లో గత 10 సంవత్సరాల్లో ఎన్నడూ లేనంత దారుణ పరిస్థితిలో భూగర్భ జలాలు పడిపోయాయి. వాతావరణంలో మార్పుల కారణంగా డిసెంబర్ నెల నుండి ఎండలు పెరిగి తీవ్రమైన నీటి ఎద్దడి నెలకొంది దీంతో ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి నెలకొనే పరిస్థితులు ఉన్నాయని తెలుస్తుంది. నీటి ఎద్దడి తట్టుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు. 33 జిల్లాల స్థితిగతులను పరిశీలించి భూగర్భజల శాఖ నివేదికను వెల్లడించింది. వేసవి కాలం రాకముందే ఇంత దారుణంగా ఉంటే రానున్న రోజుల్లో తాగు, సాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు ఆందోళన చెందుతున్న ప్రజలు ఏప్రిల్ మే నెలలో తాగునీటి ఎద్దడి తట్టుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**- జిల్లా కలెక్టర్ డా. సత్య శారద**
**- మార్చి 5 నుండి 25 పరీక్షా కేంద్రాల్లో వార్షిక పరీక్షలు**



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు. మార్చి 5వ తేదీ నుండి జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణపై సోమవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలెక్టర్ కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జనరల్, వొకేషనల్ ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు జరుగుతాయన్నారు. జిల్లా వ్యాప్తంగా 26 పరీక్షా కేంద్రాల్లో ప్రథమ సంవత్సరం జనరల్ 4967, ఒకేషనల్ 848 మొత్తం 5815 విద్యార్థులు, ద్వితీయ సంవత్సరం జనరల్ 5739, ఒకేషనల్ 767 మంది మొత్తం 6506 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. విద్యార్థులు ఒక గంట ముందుగా పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెంటర్లలో మాస్ కాపీయింగ్, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోనుకాకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు వారికి ధైర్యం చెప్పాలని అన్నారు. విద్యార్థులకు ఏమైనా సందేహాలుంటే టోల్ ఫ్రీ నెం. 9240205555 నెంబరును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్షిక పరీక్షలకు గాను అన్ని పరీక్షా కేంద్రాల్లోని గదుల్లో డ్యుయల్ డెస్కులు, గాలి, నీరు, విద్యుత్, ఫ్యాన్లు, నీటి వసతి మరియు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్ష నిర్వహణ అనంతరం సమాధాన పత్రాలను సరిగా సీల్‌చేసి పోస్టల్ ద్వారా తరలించే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని అన్నారు. పరీక్షకేంద్రాలకు విద్యార్థులు సరైన సమయంలో చేరుకునే విధంగా బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ సూచించారు. పరీక్షకేంద్రాల్లో నిరంతారాయ విద్యుత్తు సరఫరా, బివిఎస్ ఎన్ ఏల్ ఇంటర్నెట్, వైద్య ఫస్ట్ ఎయిడ్ శిబిరం, ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ విజయలక్ష్మి, జిల్లా ఇంటర్మీడియట్ ఆధికారి శ్రీధర్ సుమన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డీఎంహెచ్‌వో డాక్టర్ సాంబశివరావు,విద్యుత్తు, ఆర్‌టీసీ, పోలీసు, పోస్టల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నుండి బి.ఆర్.ఎస్ లోకి భారీగా చేరికలు.



**రాయపర్తి ,ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం బాలునాయక్ తండా గ్రామంలోకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అయిన భూక్య జగన్, కేశ, ఆదిత్య, అమ్మి, బుజ్జి, కైక, నీలా, కవిత, వినోద, సునీత తదితరులు బి.ఆర్.ఎస్ పార్టీ లో చేరగా గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించినఎస్ .ఆర్ ఆర్.ఫౌండేషను చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎం.పీ.పీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల మధుకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ లు జగన్, నలామాష సారయ్య, గూబ ఎల్లయ్య స్థానిక నాయకులు ,పాల్గొన్నారు. 8

## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**టేకుమట్ల ఫిబ్రవరి 16 (ప్రజాజ్యోతి) :**
మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ జన్మదిన వేడుకలను మాజీ ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్,ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు బాంధవుడు,హరిత ప్రేమికుడు,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు కృషి చేసి సాధించిన తెలంగాణ బంగారు తెలంగాణగా మార్చిన ఘనత కెసిఆర్ ది అని అన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. కెసిఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవ్వాలని ఆశభావం వ్యక్తం చేశారు. కెసిఆర్ నిండునూరేళ్లు ఆయురారోగ్యాలతోఉండాలని మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కేసీఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి,మాజీ ఎంపిటిసి ఆది సునీత రఘు,పోతనవేణి ఐలయ్య,బఒదెల నరేష్,వెంకటేశ్వర్లు రెడ్డి,సర్పంచులు ఉద్ధమారి మహేష్, బిళ్ళకంటి ఉమేందర్ రావు,చదువు మహేందర్ రెడ్డి, కందుల దేవేందర్, నేరెళ్ల రామకృష్ణ, దొడ్ల కోటి,ఎండి అఫ్జల్,గువ్వాడి లక్ష్మణ్,నిమ్మల స్వామి,గొల్లపెల్లి రఘుపతి,అచ్చే కుమార్ స్వామి,ఎండి అక్రమ్,ప్రభాకర్ రావు, తదితరులు పాలుగోన్నారు. 11

## ఓల్డ్ ఏజ్ హెూమ్ ని సందర్శించిన ఏకశిల విద్యార్థులు



**దామెర, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
దామెర మండలం లోని ఏకశిల ప్రైమ్ పాఠశాలకు చెందిన విద్యార్థులు సహృదయ ఓల్డ్ ఏజ్ హెూమ్ ని సందర్శించారు. సోమవారం నిత్యవసర సరుకులు , దుప్పట్లు మరియు దుస్తులు , చీరలు అందించి వారి యొక్క బాగోగులు తెలుసుకొని, వారికి మానసిక ధైర్యాన్ని అందించారు. సేవా భావం చాటుకున్న విద్యార్థులను ఏకశిల విద్యాసంస్థల చైర్మన్ గౌరు తిరుపతిరెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏకశీల విద్యాసంస్థల డైరెక్టర్ బేతి కొండల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు ఎంత ఎత్తు ఎదిగిన ఎంత ఉన్నత చదువులు చదివిన నైతిక విలువలు పాటించడం జీవితంలో చాలా అవసరమని , నేటి తరం పిల్లలకి చదువుతో పాటు, సేవా భావంతో కూడినటువంటి ప్రవర్తనని పాఠశాల దశలోనే నేర్పించాలని అందులో భాగంగానే ఈరోజు సహృదయ వృద్ధాశ్రమాన్ని సందర్శించడం జరిగిందన్నారు. సహకరించిన తెలుగు ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లైనటువంటి నవీన్, స్వరూప, రాణి, మమత, వినయ్ లను అభినందించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ మణికుమార్, స్టాఫ్ ఇంచార్జ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# లంబాడీల ఆరాధ్య దైవం..సంత్ సేవాలాల్









**సంగెం,పిబ్రవరి17(ప్రజాజ్యోతి):**
బంజారా జాతికి ఆధ్యాత్మిక మార్గ దర్శిగా శ్రీ సంత్ సేవాలాల్ నిలిచారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున సంగెం మండల కేంద్రంలో నిర్వహించిన బంజారాల ఆరాధ్య దైవం,సంఘ సంస్కర్త శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు . సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,గిరిజన సాంప్రదాయాల ప్రకారం ఉత్సవ నిర్వహణ కమిటీ,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బొగ్ బండార్ సమర్పించారు. అంతకుముందు లంబాడి నృత్యం,ఆటపాటలతో సేవాలాల్ ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ ..బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని,జంతుబలులు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా గిరిజనులను చైతన్య పరిచిన నేత సంత్ సేవాలాల్ మహారాజ్ అని,ఆయన ఆశయాలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తుందనీ అన్నారు. త్యాగధనుడైన శ్రీ సేవాలాల్ బంజారాల ఆరాధ్య దైవంగా విశ్వాసాన్ని పొంది,సద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజుగా పేరుగాంచి,దేశ విదేశాలలోని బంజారాలచే నిత్యం భోగ్ బండాం తో పూజించబడుతున్నాడని అన్నారు. బాల్యం నుండే సేవా భావము కలిగి,శాకాహారిగా,బ్రహ్మచారిగా,సంఘసంస్కర్తగా,బంజారాలో సంస్కరణకు ఎన్నో బోధనలతో బంజారాలో మనోధైర్యాన్ని పెంచా రని, బంజారా జాతి ఉన్నతికి తన జీవితాన్ని అంకితం చేసిన యుగ పురుషుడిగా పేరుగాంచారని తెలిపారు. సేవాలాల్ దేవాలయానికి సంగెం మండల కేంద్రంలో భూమిని కేటాయిస్తామని,ఉత్సవాల నిర్వహణకు పరకాల నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం 3లక్షల 30వేల నిధులు వెచ్చించినదని,బంజారులు వీరంతా భూమిని,కష్టాన్ని,ధర్మాన్ని నమ్ముకున్న వారని అన్నారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన మహెూన్నత వ్యక్తి సంత్ సేవాలాల్ మహారాజ్ అని,గిరిజన హక్కుల కోసం అనేక పోరాటాలు చేశారని,వారి కృషి మరువలేనిది అన్నారు. గిరిజనులకు సంబంధించిన హక్కులను రక్షించడానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందు ఉంటుందని,ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడుస్తూ జాతి ఐక్యత అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. పండుగ వాతావరణం మధ్య వేడుకలు జరుపుకోవడం ఆనందాన్ని ఇచ్చిందని,కాంగ్రెస్ ప్రభుత్వం బంజారుల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. గిరిజన తండాల్లో మౌలిక వసతులు కల్పిస్తామన్నా రు. ఈ కార్యక్రమంలో సేవలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గుగులోత్ రమేష్ నాయక్,సేవలాల్ ఉత్సవ కమిటీ చైర్మన్ గుగులోతు వీరమ్మ గోపిసింగ్,మార్కెట్ డైరెక్టర్ బదవత్ నరసింహ నాయక్,ఎస్టీ సెల్ డైరెక్టర్ గుగులోత్ లక్ష్మణ్ నాయక్ ,అవినాష్ నాయక్ ,మోహన్ నాయక్, రాందన్ నాయక్,కోటి నాయక్ ,స్వామి నాయక్,తిరుపతి నాయక్, అనిల్ నాయక్ పూజారి రాంచంద్రు నాయక్,బొంద్య నాయక్,హరిలాల్ నాయక్,గోపి,రమేష్ నాయక్,ప్రశాంత్,భీమా నాయక్,కిషన్ నాయక్,శ్రీను నాయక్,భద్రయ్య నాయక్ మైబు నాయక్ అశోక్ నాయక్,కాంగ్రెస్ నాయకులు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు బాగా చదివి ఉన్నతంగా ఎదగాలి



**టేకుమట్ల ,పిబ్రవరి17(ప్రజాజ్యోతి):**
మండలంలోని రాఘవరెడ్డిపేట గ్రామంలోని ప్రభుత్వ హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో పరీక్షప్యాడ్లు అందించారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిలుగా గుడి కమిటీ చైర్మన్ వంగ ప్రభాకర్,ఎమ్మార్పీఎస్ దూడపాక శ్రీనివాస్ మాదిగ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు బాగా చదువు కొని ఉన్నతంగాఎదగాలని ఆకాంక్షించారు .చదివే మనిషిని ఉన్నతంగా నిలబెడుతుందని , అందుకు విద్యార్థులు ముందు నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని ఆ లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని కోరారు. రోజురోజుకు సమాజం చెడిపోతుందని,ఈ సమాజాన్ని దేశ భవిష్యత్తును నిలబెట్టే శక్తి విద్యార్థుల మీదనే ఉన్నదని విష సంస్కృతి, వింతపోకడలకు పోకుండా,చెడు అలవాట్లకు లోనుకాకుండా తల్లితండ్రుల ఆశల్ని ఆశయాలని నెరవేర్చడం కోసం విద్యార్థులు శ్రమించాలని అన్నారు. పరీక్షల సమయం లో విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండేందుకే ఈపరీక్ష ప్యాడ్లను పంపిణీ చేస్తున్నామని, విద్యార్థులు బాగా కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు,ఉన్న ఊరుకు, మన పాఠశాలకు, గురువులకు మంచి పేరు తీసుకు రావాలని సందేశం ఇచ్చారు.. విద్యార్థినీ విద్యార్థుల అభ్యున్నతి కోసం వారి చదువు,ఎదు గుదలనే లక్ష్యం గా ఎమ్మార్పీఎస్ మరిన్ని స్వచ్ఛంద సేవ కార్యక్రమాలు చేపడుతుందని, విద్యార్థులకు ఉపయోగపడే మరెన్నో పనులను నిర్వహిస్తుందని, విద్యార్థులు బాగా చదివి ప్రయోజకులుగా మారితే ఊరే గర్వపడుతుందని తెలిపారు. హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు మరి యు విద్యా కమిటీ బృందం విద్యార్థిని విద్యార్థులు అలాగే అంగన్వాడి టీచర్స్ బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్య క్షులు గోల్లెపెల్లి రఘుపతి గౌడ్,నరెడ్ల పవన్ కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ్ర పవన్, గోల్లెపెల్లి హరీష్ గౌడ్ పాలుగోన్నారు.

## ఘనంగా తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు.



**రాయపర్తి, పిబ్రవరి17(ప్రజాజ్యోతి):**
మండల నాయకులు బైక్ ర్యాలీ. బాణ సంచాలు కాల్చి సంబరాలు నిర్వహించిన కార్యకర్తలు. రాయపర్తి మండల కేంద్రంలోని బి.ఆర్.ఎస్ మండల పార్టీ కార్యాలయంలో సోమవారంభారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు71 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఉద్యమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి, అనంతరం బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ తీస్తూ బస్టాండ్ వద్ద టపాసులు పేల్చి సంబురాలు నిర్వహించిన మండల పార్టీ నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగాబి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మరియు రాయపర్తి మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు బందెల బాలరాజ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్,రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,పార్టీ ముఖ్య నాయకులు గజవెల్లి ప్రసాద్, గాదె రవీందర్ రెడ్డి, జగన్, చెడుపాక కుమార్, సంధి దేవేందర్ రెడ్డి, ఐత కుమార్, చందు నాయక్, గబ్బేట యాకయ్య, గుడ్ల గురునాథం, ఎల్లస్వామి, సాయి గౌడ్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కోశోర్, ఐత రవి, ఉబ్బని మధు, నేతవత్ శ్రీధర్,పాల్గొన్నారు. 13

# మరిపెడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ



**మరిపెడ, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపిఎస్ మరిపెడ సర్కిల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను స్టేషన్ లోపల 5విధానాన్ని పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసులవివరాలనుఅడిగితెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలనుఅడిగితెలుసుకున్నారు..

**-సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి**

**-అక్రమ ఇసుక రవాణాకు నో ఛాన్స్**

**-ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్**

సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠినంగా వ్యవహారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరిపెడ సీఐ రాజ్ కుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ సత్య నారాయణ, ఎస్.ఐ సతీష్, ఎస్.ఐ సంతోష్, సిబ్బంది పాల్గొన్నారు.

# మొదటి ప్రాధాన్యత ఓటుతో కొలిపాక వెంకటస్వామిని గెలిపించండి

**-బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్**



**వరంగల్, ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):** తెలంగాణ బీసీ బహుజన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రజక రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అ ధ్యక్షులు చాపర్తి కుమార్ గాడ్గే అధ్యక్షతన సమావేశం జరిగినది. ముఖ్య అతిథులగా బీసీ బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రతాపగిరి విజయ్ కుమార్ మాట్లాడుతూ. .వరంగల్ నల్లగొండ ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం(యం ఎల్ సీ గా)బరిలో ఉన్న(టీ ఎస్ సి పి ఎస్ ఇ యు) అభ్యర్థి డా. కొలిపాక వెంకటస్వామికి జరుగబోయే ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ దేశానికి స్వతంత్ర వచ్చిన నాటి నుండి నేటి వరకు విద్య ఉద్యోగం ఉపాధి రాజకీయ రంగాలలో వెనుకబడి వున్నారని అనేక సంవత్సరాలనుండి ఈ యొక్క వర్గాల అభివృద్ధి కొరకు కృషి చేయలేక పోయారని ప్రస్తుతం రాష్ట్రం లో బడుగు బలహీన వర్గాల హక్కులు సాధించుకోవడం కోసం బీసీలు రాజకీయల్లో క్రియ శీలకంగా పనిచేస్తూ ప్రజా ప్రతినిధులుగా రావాల్సిన అవసరం ఉందని భావిస్తూ అందులో భాగంగానే డాక్టర్ కొలిపాక వెంకటస్వామి ప్రభుత్వ డాక్టర్ అయివుండి తాను ఉద్యోగరీత్యా యం బీ బీ ఎస్ విద్యార్థులకు విద్య ను బోదిస్తూ అలాగే అనేక సామజికంగా సేవా కార్యక్రమాలు చేస్తూ డాక్టర్ గా నిరుపేదలకు ఉచిత వైద్యం సహాయం అందిస్తూ తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ ద్వారా జరిపిన అనేక ఉద్యమలలో పాల్గొంటు తన బాధ్యత గా కృషి చేయ డం జరుగుతుంది, అలాంటి వ్యక్తి అయినటువంటి వీరు తన ప్రభుత్వ ఉద్యోగం కు రాజీనామా చేసి ఈ సమాజానికి సేవా చేయాలనీ గొప్ప సంకల్పం తో వచ్చారు, బీసీ కులాలలో నాయి బ్రాహ్మణ (ఎంబీసీ) సామజిక వర్గానికి చెందిన వారికి తప్పనిసరిగా మీ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించగలరని అన్నీ వర్గాల వారిని కోరారు. ఈ సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర కార్యదర్శి ముంజాల రాజేందర్ గౌడ్, బీసీ బహుజన రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్కం రామ్ మోహన్ గంగపుత్ర, రాష్ట్ర కార్యదర్శి దొడ్డిపాటి శేఖర్ రజక, రాష్ట్ర నాయకులు ఎదులాపు రం బ్రాహ్మచారి, రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుగ్గి గోపాల్ రజక, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కొడుపుగంటి శ్రీధర్ రజక, ఉపాధ్యక్షులు బొమ్మకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు




**కొడకండ్ల /జనగామ, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా సోమవారం కొడకండ్ల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు రామోజీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు కేక్ కట్ చెసి కెసిఆర్ జన్మదిన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పంపిణీ చేసి, బస్టాండ్ ప్రాంతంలో బాణసంచా కాల్చి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేటి సోమరాములు, పేరం రాము, బాకీ ప్రేమ్ కుమార్, దేశగాని సతీష్ గౌడ్, మసురం వెంకటనారాయణ, జక్కుల ప్రభాకర్, భూక్యా మంగ్యా, బాబర్, తుకారాం, యాకన్నా, సోమన్న, రమేష్, సైధులు, అశోక్, లింగయ్య, శ్రీనివాస్, మల్లేష్, సోమని, సోమ్లా, శోభన్, బాలాజీ, శ్రీను, యాకన్నా, మహేందర్, వెంకటేష్, పాల్గొన్నారు. 26

## జెడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విలువలబడి ప్రారంభోత్సవం

**-మనం ఎట్లా ఉంటే మన దేశం మన సమాజం అలా ఉంటుంది**

**-రిటైర్డ్ ప్రొఫెసర్ అనంతలక్ష్మి**



**పర్వతగిరి ఫిబ్రవరి17(ప్రజాజ్యోతి):** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏనుగల్లు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో జె.డి ఫౌండేషన్ (జే.డి లక్ష్మీనారాయణ సిబిఐ రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్) ఆధ్వర్యంలో 'విలువలబడి' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి రిటైర్డ్ ప్రొఫెసర్ అనంతలక్ష్మి, జేడి ఫౌండేషన్ తెలంగాణ కన్వీనర్ అనితా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు బడి పిల్లలను, పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇటీవల రెండు దేశాలు యుద్ధం చేసుకుంటూ ఉంటే, మా పిల్లల్ని మేము తెచ్చుకుంటాం అంటే, మన పిల్లలు మన దేశం వచ్చేవరకు రెండు దేశాల వాళ్ళు నోరు మూసుకుని కూర్చున్నారు. అంటే ప్రపంచంలో మన దేశానికి ఉన్న విలువ అలాంటిది అని చెప్పారు. మనం ఎట్లా ఉంటే మన దేశం మన సమాజం అలా ఉంటుందని తెలిపారు. చిన్నపిల్లలు ఇంటి ఆవరణలో




తెలుగు మాట్లాడుతూ బంధుమిత్రులను, ఇరుగుపొరుగు వారిని తెలుగులో సంబోధిస్తూ తెలుగును ప్రేమించాలని, అలాగే ఇంగ్లీష్ ని కూడా నేర్చుకోవాలని చెప్పారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే జెడి ఫౌండేషన్, జెడి లక్ష్మీనారాయణ ముఖ్య ఉద్దేశమని అన్నారు. జేడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటికీ మండలంలోని ఏనుగల్లు, కల్లెడ గ్రామాలల్లో నిరుపేదలకు సహాయ సహకారాలు అందించామని అన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను, ఉద్యోగాలకు సన్నతమయ్యే ప్రత్యేక పరీక్ష మెటీరియల్స్ ను గ్రంధాలయానికి అందించారు. ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని, దేశ పురోగతిలో తమవంతు సహకారం ఉండాలంటే బట్టి పట్టి కష్టంతో కాకుండా ఇష్టంగా చదవాలని అన్నారు. విద్యార్థులను సెల్ ఫోన్ మాయ నుంచి దృష్టి మరల్చడం విలువల బడివైపు అడుగు వేసే విధంగా జేడీ ఫౌండేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయ కులు గూడ నరేందర్, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ప్రధానోపాధ్యాయులు నరసింహా రెడ్డి, మాసాని రవీందర్, మహిళా నాయకు రాలు మాసాని సువార్త, ఫౌండేషన్ కార్యకర్తలు గూడా పద్మా నరేందర్, ప్రభుత్వప్రాథమిక పాఠశాల విద్యార్థులు, శ్రీ సాయి విద్యాలయ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్ధన్నపేట మండల కేంద్రంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**వర్ధన్నపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు వర్ధన్నపేట మండల కేంద్రం ఎం ఎం ఆర్ గార్డెన్లో ఘనంగా నిర్వహించారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రం ఎం ఎం ఆర్ గార్డెన్లో తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరై కేక్ కట్ చేసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తిని గుర్తు చేశారు.., వర్ధన్నపేట మండలం కుమ్మరిగూడెం గ్రామానికి చెందిన భూక్యా బిల్యా బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండి ప్రమాదవశాత్తు చనిపోవడం వలన వారి కుటుంబానికి పార్టీ సభ్యత్వం ఇన్సూరెన్స్ 2 లక్షల రూపాయలు చెక్కును అందజేశారు. అనంతరం వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన మండల బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తూల్ల కుమారస్వామి, మాజీ ఎంపీపీ అన్నమనేని అప్పారావు, మాజీ జెడ్ పి టి సి మార్గం బిక్షపతి, గోపాలరావు, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు... 14

## తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు



**చిట్యాలఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ తొలి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ గొర్రె సాగర్ ముఖ్యఅతిథి గా హాజరైన అనంతరం ప్రధాన కూడలి వద్ద కేక్ కటింగ్ చేసి బానసాంచాలు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ప్రభుత్వ సామజిక ఆసుపత్రి లో రోగులకు బాలింతలకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొత్తూరి రాజిరెడ్డి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పిట్ట సురేష్ బాబు మండల యూత్ అధ్యక్షులు టౌటం నవీన్ మహిళా అధ్యక్షురాలు ఈర్ల మల్లక్క శ్రీదేవి ఎరుకొండ రాజేందర్ మడికొండ రవీందర్ రావు కట్రేవుల కుమార్ సాద మల్లయ్య నాగరాజు పాండ్రాల విరాస్వామి చిలుముల రమణ చారి దుదిపాల తిరుపతి రెడ్డి పెరుమడ్ల రవీందర్ ఏరుకొండ రఘు వెంకట్ నాయక్ పల్లే శశిధర్ రెడ్డి దామర రాజు రాకేష్ భానోత్ శ్రీనివాస్ నాయక్ పోషాల రాజు నరేష్ మొగిలి కట్టేకొల్ల పెద్ద రాజు సాదా రాజు కుస ప్రశాంత్ కట్కూరి రాజేందర్ అశోక్ ప్రశాంత్ పార్టీ నాయకులు మహిళా నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు24

## ఘనంగా బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ జన్మదిన వేడుకలు

**మొగుళ్లపల్లి ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**



మండల కేంద్రంలో బిఆర్ఎస్ అధినేత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుక లను బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బల్గూరి తిరుపతి రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన చిట్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొడారి రమేష్ యాదవ్, మాజీ జెడ్పిటిసి జోరుక సదయ్య, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు చదువు అన్నా రెడ్డిలు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, కానీ పదేండ్లలో జరిగిన అభివృద్ధి గడిచిన సంవత్సర కాలంలో చాలా నష్టానికి గురవుతుందని విమర్శించారు. మాజీ సర్పంచులు నైనకంటి ప్రభాకర్ రెడ్డి, దానబోయిన రాములు, టౌన్ అధ్యక్షుడు గుడిమల్ల రమేష్, బి ఆర్ ఎస్ మండల నాయకులు అరికాంతపు అన్నారెడ్డి, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, జన్నే కమలాకర్, నల్లబీమ్ జగన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. 19

## అధికలోడు,అతివేగంతో వెళ్తున్న లారీలు

**- అదుపులోకి తీసుకున్న పోలీసులు**

**- కేసు నమోదు చేసినట్టు తెలిపిన వెంకటాపురం ఎస్సై**



**వెంకటాపురం,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం సోమవారం సాయంత్రం సమయంలో వెంకటాపురం ఎస్సై కే తిరుపతిరావు ఆధ్వర్యంలో వీరభద్రవరం గ్రామ శివారులో వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా చర్ల వైపు నుండి రెండు ఇసుక లారీల డ్రైవర్ లు లారీలను ఓవర్ లోడ్ తో అతివేగంగా అజాగ్రత్తగా నడుపుకుంటూ వెంకటాపురం వైపు వస్తుండగా వాటిని ఆపి తనికి చేయగా పరిమితికి మించి ఇసుక లోడు ఎక్కువ ఉండడంతో ఆ రెండు లారీలను అదుపులోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. 1)లారీ నెంబర్: టీఎస్07యూకే 4334 డ్రైవర్ పేరు సురిగి రమేష్ కిష్టాపురం గ్రామం,మునుగోడు మండలం,నల్గొండ జిల్లా 2)లారీ నెంబర్ టీఎస్08ఎల్ యు4507 డ్రైవర్ కత్తి మహేష్ తుమ్మకుంట గ్రామం,శామీర్ పేట్ మండలం,మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అని తెలిపారు. ఈ ఇసుక లారీలను తగు చర్య నిమిత్తం పోలీస్ స్టేషన్ కు తరలించి రెండు లారీలపై కేసులు నమోదు చేయడం జరిగిందని తెలియజేశారు. 44

## కెసిఆర్ జన్మదిన వేడుకలలో మొక్కలు నాటిన మాజీ మంత్రి ఎర్రబెల్లి




**పాలకుర్తి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన సందర్భంగా మొక్కలు నాటి, వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేసిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్, ఉపాధ్యక్షులు పాము శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు. 38

## అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**- వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠినచర్యలు తీసుకుంటామని వెంకటాపూర్ ఎస్సై జక్కుల సతీష్ హెచ్చరించారు. సోమవారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం లింగాపూర్ జాతీయ రహదారిపై పోలీస్ సిబ్బందితో కలిసి ఎస్సై ఇసుక లారీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై జక్కుల సతీష్ మాట్లాడుతూ.. ఇసుక లారీల యజమానులు డీడీలు లేకుండా తరలిస్తే కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా క్వారీల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు, పాటించాలని సూచించారు. ఒక లారీకి బదులు మరొక లారీలో ఇసుకను తరలించిన,ఓవర్ లోడ్ ఉన్న, జేసిబి లోడింగ్ చార్జీల పేరుతో అక్రమ వసూళ్లు చేసిన కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. 48

# అన్నదాతలను ఆదుకోండి..

**- తహసీల్దార్ కు వినతిపత్రం అందజేసిన మొక్కజొన్న రైతులు**

**- నష్టపరిహారం ఇప్పించాలని కోరిన ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి**

**- అన్ని కంపెనీల డీలర్ల బ్యాంక్ ఖాతాలు సీజ్ చేయాలి**

**- అతిపెద్ద మొక్కజొన్న కుంభకోణం**

**- రైతులకు అండగా నిలవాలని రాజకీయ పార్టీలకు పిలుపు**



**వెంకటాపురం,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం హైటెక్ మొక్కజొన్న సీడ్ వేసిన వాజేడు,వెంకటాపురం మండలాల రైతులు దారుణంగా నష్టపోయారని ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం హైటెక్ మొక్కజొన్న సీడ్ వేసి పంట నష్టపోయిన రైతులు నర్సింహా మూర్తి ఆధ్వర్యంలో వెంకటాపురం తహసీల్దార్ లక్ష్మి రాజయ్యను కలిసి వినతిపత్రం అందజేశారు. నర్సింహా మూర్తి మాట్లాడుతూ..మారుమూల ఏజెన్సీ ప్రాంతాన్ని ఎంచుకొని అంతర్జాతీయ మొక్కజొన్న విత్తన కంపెనీలు గత కొన్ని ఏళ్లుగా మోసాలకు పాల్పడుతున్నారని తహసీల్దార్ కు తెలిపారు. తాం ఐలాండ్,జపాన్,అమెరికా వంటి దేశాలలో తయారు చేసిన విత్తనాలను పరీక్షించడానికి ఈ ప్రాంతాన్ని ఎంచుకొని అధిక దిగుబడులు వస్తాయని రైతులకు ఆశలు చూపెట్టి నష్టపోయేలా చేస్తున్నట్లు తెలియజేసారు. పరీక్షలో సక్సెస్ అయిన సీడ్స్ ను ఇక్కడ ఇవ్వకుండా తమ దేశాల్లో వ్యవసాయానికి వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఒప్పంద వ్యవసాయం అంటే కంపెనికి,రైతుకు మధ్య జరగాలి. కానీ దళారీకి కంపెనికి మధ్య ఒప్పందం జరగడం ఏమిటని ప్రశ్నించారు. టన్ను ఇంతని కంపెనీ నిర్ణయించిన ధరకు బదులుగా తక్కువ ధరను నిర్ణయించి రైతుకు నష్టం చేయడం పైన ఆయన మండిపడ్డారు. అసలు కంపెనీలు ఎంత ధర నిర్ణయిస్తోంది అనేది రైతుకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. పంట నష్టపోతే కంపెనీ ఎంత చెల్లించనుంది అనేది,కంపెనీలు రైతుకు ఎటువంటి సదుపాయాలు కల్పిస్తున్నాయో కూడా రైతు కు తెలవాలని డిమాండ్ చేసారు. ఆరుగాలం కష్టపడి పని చేస్తే చివరికి నష్టాన్ని చవి చూడాల్సిన దుస్థితి వచ్చిందని మొక్కజొన్న రైతులు కన్నీరు మున్నీరు అవుతున్నారని ఆవేదన చెందినారు. సంబంధిత డీలర్ కు కాల్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని అన్నదాతలు తమగోడు వెళ్ళబుచ్చారు. హైటెక్ మొక్కజొన్న ఆర్గనైజర్ జాడ లేదని,తమకు న్యాయం చేయాలని రైతులు తహసీల్దార్ ను కోరారు. గత ఐదేళ్ల నుండి సింజెంట,మోన్సెంట,పోయినీర్ వంటి బహుళ జాతి కంపెనీలు ఏజెన్సీ రైతులను దగా చేస్తున్నారని పేర్కొన్నారు. కంపెనీల డీలర్ల యొక్క బ్యాంక్ ఖాతాలు,వాళ్ల కుటుంబ సభ్యుల బ్యాంక్ ఖాతాలు తక్షణమే సీజ్ చేయాలని తహసీల్దార్ కు తెలిపారు. రైతుల ఖాతాలో పడాల్సిన కోట్ల రూపాయలు తమ ఖాతాలో జమ చేసుకొని వందల కోట్ల రూపాయలు దోచుకున్నారని అన్నారు. డీలర్ల బ్యాంక్ ఖాతాలు ఆడిట్ చేయాలని సూచించారు. ఈ అవినీతి బాగోతంలో వ్యవసాయ అధికారుల హస్తం ఉందన్నారు. నకిలీ విత్తనాలను,మందులను అరికట్టే బాధ్యత వ్యవసాయ అధికారుల పైన ఉందన్నారు. కంపెనీలు ఇచ్చే ఆఫర్లకు కక్కుర్తిపడి రైతులకు అన్యాయం చేస్తున్న అధికారులపైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎకరానికి యాభైవేల రూపాయలు కౌలు,ఎకరానికి లక్షయాభై వేల రూపాయలు పంట నష్ట పరిహారం చెల్లించాలని ఫిర్యాదులో కోరారు. కంపెనీ ఓనర్,డీలర్ లను పిలిచి మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో బర్లగూడెం,మొరుమూరు,మరికాల,రాచపల్లి,పాత్రపురం పంచాయతీల మొక్కజొన్న బాధిత రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## ప్రజల హృదయాల్లో నిలిచి.. మళ్లీ ప్రజా క్షేత్రంలోకి కేసీఆర్

**మళ్ళీ సీఎం కావాలని కోరుతున్న జనం..**



**డోర్నకల్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** కేసీఆర్ జన్మదినం సందర్భంగా వీరభద్ర స్వామి వారి దేవాలయంలో బీఆర్ఎస్ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించి ప్రత్యేక పూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డోర్నకల్ ముత్యాలము సెంటర్ వద్ద కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాణసంచా కాల్చి మిఠాయిలు పులిహోర పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మానుకోట మాజీ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్, మాజీ ఎంపీపీ బాలునాయక్ మాట్లాడుతూ2001 లో చావు నోట్లో తల పెట్టి ఓటరిగా ప్రత్యేక రాష్ట్రం కోసం కేసీఆర్ చేసిన పోరాటం చరిత్రలో నిలిచి పోతుందని తెలిపారు. అన్ని వర్గాలను ఏకం చేసి 14 ఏళ్ళ పాటు ఉద్యమించి తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన కేసీఆర్ రాష్ట్ర పునర్నిర్మాణంలో కూడా అదే అకుంటిత దీక్షతో పాలన అందించారన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని. రాష్ట్రంలో ప్రస్తుత పాలనను చూస్తున్న ప్రజలు కాంగ్రెస్ పాలనపై విసుగెత్తారని అన్నారు. మళ్ళీ కేసీఆర్ సీఎం కావాలని, ప్రజారంజక పాలన కావాలని ప్రజలు కోరుతున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీకి మళ్ళీ పూర్వ వైభవంతో పాటు అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో కార్మికులు, కర్షకులు, రైతులు,విద్యార్థులు,మహిళలు చాలా సంతోషంగా గడిపారన్నారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో ముఖ్యంగా రైతులు గోస పడుతున్నారని,సాగునీరు సకాలంలో అందక,దిగుబడి తగ్గిమద్దతు ధరరాక బోనస్ లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కాంగ్రెస్ నాయకులు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ను తిట్టడం పనిగా పెట్టుకొని సంక్షేమం అభివృద్ధిని గాలికి వదిలేశారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, వార్డు మెంబర్ బిఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.

## పెద్దగట్టు లింగమంతుల స్వామి దర్శనం మహా పుణ్యఫలం



**డోర్నకల్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :** యాదవుల ఆరాధ్య దైవం పెద్దగట్టు లింగమంతుల స్వామి దర్శనముకు తరలి వెళ్లిన యాదవులు మండలంలోని ములక్కలపల్లి గ్రామం నుండి పెద్దగట్టు లింగమంతుల స్వామి దర్శనముకు మానుకోట జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్ కుటుంబ సమేతగా సోమవారం జాతరకు యాదవులతో అంగరంగ వైభవంగా డబ్బు చప్పులు, బోనాలు, నృత్యాలతో తరలి వెల్లి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించినారు. ఈ సందర్భంగా బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం లింగమంతుల స్వామి ఆలయం అభివృద్ధికి కృషి చేస్తుందని,యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతుల దర్శనం మహా పుణ్యఫలం అని ప్రతి ఒక్కరూ దర్శించుకుని పునీతులు కావాలని కోరారు. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో పాడిపంటలతో కలకల్లాడి సుభిక్షంగా ఉండాలని లింగమంతుని స్వామిని వేడుకున్నానని వారు తెలిపారు.

## తల్లిప్రేమను అందించిన మేనమామకు పుట్టినరోజు శుభాకాంక్షలు:కాడెం బాబు



**డోర్నకల్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావు పుట్టినరోజు సందర్భంగా డోర్నకల్ మండలం చిలుకోడు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాడెం బాబు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ పార్టీ అధ్యక్షుడు కాడెం బాబు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేసీఆర్ 10ఏళ్ల పాలనలో రాష్ట్రం అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చెంది బంగారుమయంగా రూపుదాల్చిందని వివరించారు. సుమారు 500పైగా సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేసిన మహానేత కేసీఆర్ అని కాడెం బాబు ప్రస్తుతించారు. గోదావరి- కృష్ణా జలాలను అనుసంధానం చేసి బీడు భూములను ఆకుపచ్చగా తీర్చిదిద్దారని, సస్యశ్యామలం గావించారని, 30లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని 3కోట్ల మెట్రిక్ టన్నుల దిగుబడికి చేరవేశారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ సత్తా చాటుతుందని ఎవరు ఎన్ని నక్కజితులు వేషాలేసినా ప్రజలు నమ్మరని ఆయన తెలియజేశారు ఈ సందర్భంగా "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్",హ్యాపీ బర్త్ డే,"లాంగ్ లివ్ లాంగ్ లివ్ కేసీఆర్ లాంగ్ లివ్, జై కేసీఆర్ జైజై కేసీఆర్ అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో చిలుకోడు బిఆర్ఎస్ గ్రామ పార్టీ నాయకులు వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

# టిఎన్జీఓస్ యూనియన్ డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం

**- ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):**
ములుగు జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు అధ్యక్షతన టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా డైరీ, క్యాలెండర్ - 2025 ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ దివాకర,అడిషనల్ కలెక్టర్(లోకల్ బాడీస్)ఎం. సంపత్ రావుతో కలిసి పాల్గొని డైరీ,క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. అదేవిధంగా నాలుగవ తరగతి ఉద్యోగుల క్యాలెండర్,టిఎన్జీఓస్ మహిళా విభాగం క్యాలెండర్ ను ఆవిష్కరిం చారు. అనంతరం కలెక్టర్ దివాకర మాట్లాడు తూ..ప్రభుత్వం చేపట్టే ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల వద్దకు తీసుకెళ్లడంలో ములుగు జిల్లా ఉద్యోగులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని, ములుగు జిల్లా అభివృద్ధిలో వారి పాత్ర కృషి అమోఘమని కొనియాడారు. అంతేకాకుండా చిన్న స్థాయి ఉద్యోగి నుండి అధికారుల వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేస్తేనే ప్రజలకు సంక్షేమ ఫలాలు అందుతా యని,ఉద్యోగులు అందరూ బాధ్యతాయుతంగా పనిచేయా లని అన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంలో టిఎన్జీఓస్ యూనియన్ ముఖ్య భూమిక పోషిస్తుం దని,ఉద్యోగ ులకు ఏ చిన్న సమస్య వచ్చినా సంఘం నాయకులు తన దృష్టికి తీసుకు రావాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం టిఎన్జీఓస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షుడు పోలు రాజు మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి టిఎన్జీఓస్ డైరీ,క్యాలెండర్ ను ఆవిష్కరించి నందుకు, అదేవిధంగా టిఎన్జీఓస్ యూని యన్ పై చూపిస్తున్న అభిమా



నానికి,యూనియన్ కార్యక్రమాలకు భవనాన్ని కేటాయించడం కొత్త భవనానికి నిధులు మంజూరు చేసినందుకు కలెక్టర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో టిఎన్జీఓస్ యూనియన్ జిల్లా కార్యదర్శి మేడి చైతన్య, అసోసియేట్ అధ్యక్షుడు భూక్య లాల్ నాయక్,కోశాధికారి ఏ. కుమారస్వామి,జిల్లా కార్యవర్గ సభ్యులు,తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎనగందుల సునీత ,కార్యదర్శి భాగ్యలక్ష్మి, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు,నూతన కార్యవర్గ సభ్యులు,నాలుగు యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు,ఫోరం అధ్యక్ష కార్యదర్శులు,నాలుగవ తరగతి ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

**- హాజరైన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**



**గణపురం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో గడిచిన మూడు రోజుల నుండి కనులపండువగా శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, బొడ్రాయి, పోచమ్మ పెద్దమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి. కాగా, సోమవారం ఉదయం జరిగిన ప్రతిష్ఠాపన మహోత్సవంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యేకు అర్చకులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, పోచమ్మ, పెద్దమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. 35

# పాలకుర్తి నియోజకవర్గానికి ఆరు చెక్ డ్యాములు మంజూరు

**రాయపర్తి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
పాలకుర్తి నియోజకవర్గానికి 31 కోట్ల రూపాయలతో ఆరు చెక్ డ్యామ్ల నిర్మానానికి 31 కోట్లు మంజూరైనట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆమె సోమవారం రాష్ట్ర నీటిపారుదల శాఖ మాత్యులు ఉత్తంకుమార్ రెడ్డి నుండి దానికి సంబంధిత మంజూరు పత్రాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని నీటిపారుదల శాఖ మాత్యులుఉత్తంకుమార్ రెడ్డి అభినందించారు. అమ్మ యశస్విని రెడ్డి అనుకున్నది సాదించావ్ ఇచ్చే అంతవరకు మీ చుట్టే తిరుగతా అన్నావ్ పట్టు పట్టవు.. 6 చెక్ డ్యాములు పట్టుకపోతున్నావ్. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పై నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి ప్రశంసలజల్లు కురిపించారు. పాలకుర్తి నియోజకవర్గ రైతులకు మహర్దశ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి వినతికి స్పందించిన నీటిపారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి. పాలకుర్తి మండలంలో 3 గ్రామాలు, కొడకండ్ల మండలంలో 2 గ్రామాలు, తొర్రురు మండలంలో 1 గ్రామలకు మొత్తం 6 చెక్ డ్యాములు మంజూరు. పాలకుర్తి నియోజకవర్గంలో సుమారు ?31 కోట్ల వ్యయంతో ఆరు చెక్డ్యామ్ల మంజూరు, స్థానిక రైతులకు మరియు పల్లెప్రాంతాల అభివృద్ధికి కీలకమైన ముందడుగు. ఈ ప్రాజెక్ట్ల ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుంది, భూగర్భ జలాల మట్టం మెరుగుపడుతుంది, మరియు వ్యవసాయ కార్యకలాపాలకు నిరంతర నీటి సరఫరా



అందుబాటులో ఉంటుంది.. ఈ సందర్భంగా, పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,

# శ్రీ సీతరామ ఆంజనేయ వేణుగోపాల స్వామి ప్రతిష్ట వేడుకలలో పాల్గున్న బిజేపి అధ్యక్షులు నిశిదర్ రెడ్డి




**గణపురం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో గడిచిన మూడు రోజుల నుండి కనులపండువగా శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, బొడ్రాయి, పోచమ్మ పెద్దమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో పాల్గొన్న బీజేపీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిషిధర్ రెడ్డి గారు మాట్లాడుతూ శ్రీ సీతారామ ఆంజనేయ వేణుగోపాలస్వామి, పోచమ్మ, పెద్దమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం అ-ర్చకులు నిషిధర్ రెడ్డి గారిని శాలువతో సన్మానించారు ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపల్లి ప్రసాద్ రావు జిల్లా నాయకులు దుప్పటి భద్రయ్య భాస్కర్ రావు మండల అధ్యక్షులు నవీన్ రావ్ నాయకులు వేణు రావు రాజు ఎర్ర రాకేష్ రెడ్డి నేరెళ్ల శంకర్ తదితరులు పాల్గొన్నారు36

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఆర్డిఓ వెంకన్న



**పాలకుర్తి ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**
శ్రీ సోమేశ్వర లక్ష్మీనర సింహా స్వామి ఆలయంలో జరిగే మహాశివ రాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సోమవా రం తహసిల్దార్ శ్రీనివాస్, ఆలయ ఈవో మోహన్ బాబు, తో స్టేషన్ ఘన్ పూర్ ఆర్డిఓ వెంకన్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించినారు. ఆలయంలో జరుగుతున్న పనుల వివరాలను తెలుసుకొని, పరిశీలించి, తగు సూచనలు సలహాలు అందించారు. పనులు నాణ్యతగా చేయాలని 22 వరకు అన్ని పనులను పూర్తి అయ్యేలా చర్యలు చేపట్టాలన్నారు. వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్రాగు నీరు, చలువ పందిళ్ళు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాల న్నారు.. పరిసరాలను పరిశుభ్రతకు తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు కొత్తపెల్లి వెంకటయ్య, ఆర్ ఐ రాకేష్ ఆలయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన సందర్భంగా కోటగుల్ల గణపేశ్వరునికి ప్రత్యేక పూజలు



**గణపురం ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బి ఆర్అధినేత కెసిఆర్ జన్మదినం సందర్బంగా సోమవారం గణపురం మండల కేంద్రంలోని శ్రీ భవాని సహిత గణప్పేశ్వరాలయం కోటగుళ్ళలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు ఆధ్వర్యంలో అభిషేకం నిర్వహించి కెసిఆర్ పేరున అర్చన పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారి ఆశీస్సులతో ఆయురారోగ్యంతో నిండు నూరేళ్లు ఉండాలని గణపేశ్వరుడిని వేడుకున్నారు, మళ్ళీ తెలంగాణ ముఖ్యమంత్రి రావాలని ఆయన వెంట జిల్లా యూత్ నాయకులు గాజర్ల చింటూ గౌడ్, మార్క సాయి గౌడ్, సాయిరాం తదితరులు ఉన్నారు.

# దశాబ్ది ఉత్సవాలలో భాగస్వాములు కండి

**- శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయ నిర్మాణానికి 10 ఏండ్లు**



**నర్సంపేట ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
నిజాంపేట పట్టణంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయంలో ఈనెల 19 బుధవారం రోజున దశాబ్ది ఉత్సవాలు నిర్వహిస్తున్నామని దాతలు, భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ నల్ల మనోహర్ రెడ్డి తెలియజేశారు. సందర్భంగా దేవాలయ కమిటీ సమావేశం ఏర్పాటు చేయగా కమిటీ సభ్యులతో కలిసి వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణంలోని శ్రీ శివాంజనేయ స్వామి దేవాలయం నిర్మించి పది సంవత్సరాలు గడిచిందని ఈనెల 19న బుధవారం రోజున దశాబ్ది ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు వారు తెలియజేశారు ఈ దేవాలయ నిర్మాణానికి అనేకమంది దాతృత్వం చాటుకుని దేవాలయ నిర్మాణానికి పాటుపడ్డారని ఉత్సవాలను నిర్వహించడం జరుగుతుందని ప్రజలంతా పాల్గొని ఆ శ్రీ శివాంజనేయ స్వామి కృప కరుణ కటాక్షాలు పాత్రులు కావాలని కోరారు. కార్యక్రమాలు: 19 తారీకు ఉదయం ఐదు గంటలకు గణపతి పూజ ఉదయం 10 గంటలకు రుద్ర హెూమం 10:30కు రుద్రరూప అష్టోత్తర శత కలశ వరుణ పూజ మరియు రాత్రి వరకు కొనసాగుతుంది అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు కోదాటి వీరస్వామి,గుర్రపు సాంబయ్య గౌడ్, మెరుగు లక్ష్మణ్ బాబు, కొంకిసా జ్ఞాన సాగర్ గౌడ్, వేముల సాంబయ్య గౌడ్, ములకల సాంబయ్య ముదిరాజ్, దండు రాజు, సుంకరి వెంకటరమణ, కొయ్యడి సంపత్ గౌడ్.

## ఆకాశవాణి 35వ వార్షికోత్సవ వేడుకలు



**హనుమకొండ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** హనుమకొండలోని పబ్లిక్ గార్డెన్లో గల నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో ఆకాశవాణి వరంగల్ కేంద్రం ఏర్పాటుచేసి 35 సంవత్సరాలు అవుతున్నటువంటి సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను వరంగల్ ఆకాశవాణి క్యాజువల్ అనౌన్సర్స్, క్యాజువల్ కాంపెరర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అధ్యక్షులు డా. మోటె చిరంజీవి, ప్రధాన కార్యదర్శి అర్షం సదానందం మాట్లాడుతూ వరంగల్ ఆకాశవాణి కేంద్రం ఏర్పాటై 35 సంవత్సరాలు అవుతున్న శుభ సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునేలా వివిధ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని అన్నారు. రైతులు, విద్యార్థులు, యువత, మహిళలు, చిన్నారులు, వైద్య, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం వంటి కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎంతోమందికి ఉపాధినిస్తుందన్నారు. ఎంతోమంది మేధావులను, ప్రముఖులను కూడా ఇంటర్వ్యూలు చేసి వారి చరిత్రను ప్రజలకు అందించడం జరుగుతుందని అన్నారు. అలాంటి ఆకాశవాణి వరంగల్ కేంద్రం నిరంతరం శోభాయమానంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ సలహాదారు డాక్టర్ పసుల ఎల్లయ్య, కోశాధికారి డాక్టర్ పరంకుశం శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు భాగ్య, పింగిలి కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ కమిటీ ఎన్నిక



**పరకాల, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ నిర్మాణ కొరకు గ్రామ కుల పెద్ద ఆధ్వర్యంలో విగ్రహ కమిటీ నిర్మాణం చేయడం జరిగింది. విగ్రహ కమిటీ అధ్యక్షుడి గా శనిగరం వెంకటేష్, ఉపాధ్యక్షులుగా గంగారం శంకర్, ప్రధాన కార్యదర్శిగా బొల్లారం నాగరాజ్, కోశాధికారిగా శనిగరం జోసఫ్ ను కార్యవర్గ సభ్యులుగా శనిగరం శ్రీనివాస్, బొల్లారం అనిల్, నందిపాటి రవి, గంగారం అనిల్ ను ఎన్నుకోవడం జరిగింది. కమిటీ సభ్యులు మాట్లాడుతూ మాకు ఈ అవకాశం ఇచ్చిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు. 69

## స్నేహితుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**శాయంపేట ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** మండలంలోని ప్రగతిసింగారం గ్రామానికి చెందిన మాదారపు రమేష్ ఇటీవల అనారోగ్య కారణంతో మృతి చెందాడు, రమేష్ తో చదువుకున్న పదవ తరగతి స్నేహితులు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి 20వేల ఆర్థిక సహాయం అందించి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. కడు బీదరికంలో ఉన్న రమేష్ కుటుంబ నేపథ్యాన్ని తెలుసుకుని మిత్రులు గ్రామస్తులు తమ వంతు సహకారం అందిస్తున్నారు. రమేష్ కుటుంబానికి ఎలాంటి ఆపద వచ్చినా కూడా సాహయసాకారమైన అందించడానికి సిద్ధంగా ఉన్నామని, రమేష్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు ఎస్. కె గౌస్, గోల్కొండ బుచ్చన్న, ఆకుతోట పూర్ణచందర్, మోకిడే మహేందర్, బయగాని సురేందర్, బయగాని రాజు, చింతనిప్పుల రమేష్, నూటంకి సతీష్, పోతు సుమలత రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మాకు చావే శరణ్యం..! కబ్జాల దౌర్జన్యం..!

**- భూకబ్జాదారులతో వేగలేమంటూ మహిళ కన్నీళ్లు**
**- న్యాయం చేయాలంటూ స్టేషన్ మెట్లెక్కిన బాధితులు**



**కమలాపూర్ ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** అయ్యా మీకు రెండు చేతులు జోడించి మొక్కుతున్న నాకు న్యాయం చేయండి మీరు న్యాయం చేయకపోతే మాకు చావే శరణ్యం, కబ్జాదారుల నుండి బతకడం కష్టంగా ఉంది మీరే దిక్కు అంటూ కమలాపూర్ పోలీస్ స్టేషన్కు వచ్చి మహిళ కన్నీళ్లతో ఆవేదన వ్యక్తం చేసిన ఘటన చోటుచేసుకుంది. అరుణ తెలిపిన వివరాల ప్రకారం కమలాపూర్ కు చెందిన తవుటం సూర్యప్రకాష్‌కు 1987లో ప్రభుత్వం పద్మశాలి బీసీ కాలనీలో రెండు గుంటల ఇళ్ల స్థలాన్ని మంజూరు చేసింది. అనారోగ్య కారణాలతో సూర్య ప్రకాశ్ చనిపోగా భార్య అరుణ పిల్లలతో కలిసి కుటుంబ పోషణ కోసం మహారాష్ట్రలోని భీవండికి వెళ్ళిపోయింది. అప్పటి నుండి ఇంటి స్థలం ఖాళీగా ఉండగా గత ఏడాది క్రితం నిలువ నీడ కోసం అరుణ ఇంటి పనులు చేపట్టేందుకు సిద్ధం కాగా గ్రామానికి చెందిన పుల్ల రాజు అనే వ్యక్తి, అతని కుటుంబ సభ్యులు భయభ్రాంతులకు గురిచేసి మహిళ అని చూడకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని, భూమి నాది అంటూ బెదిరించారని, చివరకు 50 వేలు డిమాండ్ చేస్తే అంత డబ్బు ఇవ్వలేని నేను భయంతో వెళ్ళిపోయానని తెలిపింది. మళ్లీ ఇవాళ ఇల్లు కట్టుకునేందుకు ప్రోక్లైను తో పని చేస్తుండగా ఆ వ్యక్తికి సంబంధించిన అనుచరులు రవీందర్ అనే వ్యక్తి ఫోన్ చేసి బెదిరించడంతో ప్రోక్లిన్ పనులు నిలిపివేశారని, మా భూమిలో ఇల్లు కట్టుకుంటుంటే ఇలా కబ్జా చేసి బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తుంది. అంతేకాకుండా కాలనీలోని గౌరీదేవి అనే మహిళను కూడా బెదిరింపులకు గురి చేశారని మహిళలు అనేది చూడకుండా ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని కన్నీళ్లు పెట్టుకుంది. అసలే భర్త లేక చాలీచాలని పనులతో కుటుంబపోశణ చేస్తుంటే



మా భూమిని కబ్జా చేసి మమ్మల్ని ఇబ్బందులకు గురి చేస్తున్నరని ఏడుస్తూ స్టేషన్కు వచ్చిన మహిళ విషయాన్ని అంతా ఫిర్యాదులో పేర్కొని ఎస్ హెచ్ ఓ హరికృష్ణ కు ఫిర్యాదు చేసింది. వెంటనే విచారణ చేపట్టి మాకు న్యాయం చేయాలని రెండు చేతులు జోడిస్తూ వేడుకుంటుంది. కాగా ఇదే విషయమై బిసి పద్మశాలి కాలనీకి చెందిన బాధితులు కలెక్టర్ కు, సీపీకి ఫిర్యాదు చేసిన కబ్జాదారుల ఆగడాలు ఏమాత్రం ఆగకపోవడంతో బీసీ కాలనీ కుటుంబాలు బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నాయని, నాకు న్యాయం జరగని ఎడల నా ఇంటి జాగలోనే నిరాహార దీక్ష చేస్తానని మహిళ ఆవేదన వ్యక్తం చేస్తుంది.

## ఆడ ఈడ కాదు తలనీలాల సమస్య వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మదుల్లా హుస్సేన్ దృష్టికి చేరింది

**పర్వతగిరి, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** అన్నారం షరీఫ్ దర్గా సమస్యల పై వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మదుల్ల హుస్సేన్ ను గ్రామస్తులు కలవడం జరిగింది. తల నీలాలు అవతకల పూర్తి ఆధారాలతో చైర్మన్ కి అందజేశారు. చైర్మన్ సానుకూలంగా స్పందించారని త్వరలో అన్నారం దర్గా విజిట్ చేస్తామని చెప్పారు. అన్నారం దర్గా డెవలప్మెంట్ చెయ్యాలని గ్రామస్తులు కోరారు. చైర్మన్ వచ్చే ఆదాయం లో 30% అభివృద్ధి కోసం కేటాయిస్తామని ప్రణాళికలు చేస్తున్నామని చైర్మన్ అజ్మతుల్ల ఉల్లా హుస్సేన్ చెప్పారు. అన్నారం దర్గా ఇన్స్పెక్టర్ పై అన్నారం షరీఫ్ గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. మా గ్రామం లో దర్గా నుండి వచ్చే ఆదాయం లో దర్గా కి వచ్చే భక్తుల సౌకర్యాల కోసం ఖర్చు చేయాలని



గ్రామస్తుల విన్నవించారు ఈ కార్యక్రమం లో లునవత్ బిచ్చ నాయక్, ఈరగని మనోహర్, గుండ సాయిలు, ఈరాగని అఖిల్, గడిపల్లి రాజబాబు, బుక్య వెంకన్న కలవడం జరిగింది.

## నూతన ఎంఇఓ గా రాజిరెడ్డి నియామకం



**హసన్ పర్తి, ఫిబ్రవరి–17(ప్రజాజ్యోతి):** జిల్లా విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు సోమవారంహన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల విద్యాశాఖాధికారిగా ఎర్ర రాజిరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. గత రెండేళ్ళుగా మండల నోడల్ అధికారిగా విధులు నిర్వర్తిస్తున్న రాజిరెడ్డి అందరికి చిరపరిచితులు. ఎంఇఓగా బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఎంఆర్సీలో జరిగిన సమావేశంలో రాజిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో వసతుల కల్పనతో పాటు విద్యాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పాఠశాలలో ఎఫ్ఎల్ఎన్, ఎల్ఇపి లను సమర్ధవంతంగా నిర్వహించాలని కోరారు. విద్యార్థుల ఆదార్ అప్ డేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సంధర్భంగా అన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రదానోపాధ్యాయులు రాజిరెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు, వివిధ సంఘాల బాధ్యులు ఎంఆర్సీ సిబ్బంది పాల్గొన్నారు. 58

## అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య.**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** అంగన్వాడీ కేంద్రాల్లో విద్యుత్, తాగునీరు, టాయిలెట్స్, తదితర అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఐసీడీఎస్ అధికారులు, సూపర్ వైజర్లు, పంచాయతీరాజ్ అధికారులతో అంగన్వాడీ కేంద్రాల్లో అభివృద్ధి పనులపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో చేపట్టిన పనులను నాణ్యతగా త్వరగా పూర్తి కావాలన్నారు.. అభివృద్ధి పనులకు సంబంధించి పనులు పూర్తయినట్లయితే వెంటనే బిల్లులు సమర్పించి వాటికి పేమెంట్ జరిగేటట్లు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, పంచాయతీరాజ్ ఈఈ శంకరయ్య, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. 66

# బాధితులకు అండగా భరోసా సెంటర్

**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఫిబ్రవరి 17** బాధిత మహిళలు, బాలికలకు భరోసా సెంటర్ అండగా నిలుస్తుందని, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని భరోసా కేంద్రం వార్షికోత్సవం సందర్భంగా సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఎస్పి గారు మాట్లాడారు. భరోసా కేంద్రం, హింస, లైంగిక బాధిత మహిళలకు, బాలికలకు వైద్యం, కౌన్సెలింగ్, లీగల్ ఇతర రకాల సేవలు అంది స్తుందని, బాధితులకు అండగా ఉంటూ మనోధైర్యం కల్పిస్తుందన్నారు. భరోసా కేంద్రం ద్వారా బాధిత మహిళలకు న్యాయం జరిగేలా కృషి చేస్తుందని పేర్కొన్నారు. భరోసా సహాయ కేంద్రాలు సమగ్రమైన సహాయాన్ని అందించడానికి, అలాగే హింసకు గురైన మహిళలకు పోలీస్‌స్టేషన్‌లకు, ఆసుపత్రు లకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించడానికి ఏర్పాటు చేయబడ్డాయన్నారు. హింస, లైంగిక వేధింపులకు గురైన పిల్లలు, స్త్రీలకు రక్షణ కల్పించడమే భరోసా కేంద్రాల లక్ష్యమన్నారు. లైంగిక వేధింపులకు గురైన బాధిత మహిళలకు, బాలికలకు సంబంధించిన కేసు పోలీసు స్టేషన్‌లో నమోదు కాబడిన సమయం నుంచి బాధితులకు అండగా ఉంటూ వారి మానసిక పరిస్థితి గురించి తెలుసుకుంటూ వారికి భరోసా కల్పిస్తూ, భరోసా సెంటర్ల గురించి అవగాహన కల్పిస్తున్న సిబ్బందిని ఎస్పీ కిరణ్ ఖరే గారు అభినందించారు. అలాగే భరోసా కేంద్రంలో పనిచేస్తున్న ఉద్యోగినుల సమస్యలను ఎస్పీ గారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, భూపాలపల్లి సీఐ నరేష్ కుమార్, స్వప్న కుమారి, భరోసా కో – ఆర్డినేటర్ వి. మానస, లీగల్ అడ్వైజర్ కే. అఖిల, సపోర్ట్ పర్సన్స్ రమ్య, తులసి, సుజాత, ఏఎన్ఎం హారిక, రిసెప్షనిస్ట్ శిరీష పాల్గొన్నారు.



# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

**-కొత్తకొండ వీరభద్రస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను మండలంలో బి ఆర్ ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ పుట్టినరోజు పురస్కరించుకొని తెలంగాణలో ప్రసిద్ధి చెందిన కొత్తకొండ వీరభద్ర స్వామి దేవస్థానంలో కొత్తకొండ టిఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మండల పార్టీ అధ్యక్షులు మండల సురేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కలగానే మిగిలిపోతున్న తరుణంలో టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి ఉద్యమ నాయకులుగా ముందుండి ప్రజాక్షేత్రంలో శాంతియుతంగా తెలంగాణ కోసం సంబండ వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకులు కెసిఆర్ అన్నారు. సాధించిన తెలంగాణను రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు అని అన్నారు. మున్ముందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలని హృదయపూర్వకంగా 71 వ జన్మదిన శుభాకాంక్షలు మండల పార్టీ పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ డాక్టర్ సుధీర్ కుమార్ ,మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్, మాజీ ఎంపీపీ సంఘసంపత్ యాదవ్ ,దేవాలయ మాజీ చైర్మన్ మాడిశెట్టి కుమారస్వామి, కోక్కర కొండ రాజు, బుర్ర రంజిత్ కుమార్, ధర్నా శ్రీనివాస్, సదానందం, ఖండే సుధాకర్, మాడుగుల అశోక్, శివాజీ, గుడికందుల రాజు, పూర్ణచందర్, నక్క కృష్ణ తదితరులతోపాటు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. 51

# పశుపతినాథ్ స్వామి ఆలయంలో నవమ వార్షికోత్సవ ప్రత్యేక పూజలు

**- నిర్వహించిన ఆలయ ప్రధాన అర్చకులు సదానిరంజన్ సిద్ధాంతి...**





**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో పశుపతినాథ్ స్వామి దేవాలయంలో నవమ వార్షికోత్సవం పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయంలో హట్టహాసంగా పూజ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి ఈ కార్యక్రమంలో భాగంగా అఖండ దీపారాధన ధ్వజారోహణం పుణ్యాహావాచనం ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఉదయం 6 గంటల నుండి పూజ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి శ్రీ విఘ్నేశ్వర స్వామికి పంచామృత అభిషేకం శ్రీ గౌరీదేవి అమ్మవారికి అభిషేకము కుంకుమ పూజ నందీశ్వరునికి అభిషేక పూజ శ్రీ పశుపతినాథ్ స్వామివారికి పంచామృత సహిత రుద్రాభిషేకం సహస్ర బిల్వార్చన పూజా కార్యక్రమాలకు భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకునీ తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. గ్రామంలో ప్రజలందరూ పాడిపంటలతో ఆయురారోగ్యాలతో సుభిక్షంగా ఉండాలని ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావనారుషి, సభ్యులు, రామారావు, చెట్ల చంద్రమౌళి, అనంతరాములు,హరికృష్ణ,సుదర్శన్, నవీన్, శ్రీనివాస్, తరుణ్ ,రఘుపతి, ఠాగూర్, తిరుపతి, శ్రీనివాస్, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## చలో విద్యుత్ సౌద గోడపత్రిక ఆవిష్కరణ



**కమలాపూర్ ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ కన్వర్షన్ డిమాండ్ లక్ష్యంగా ఈనెల 20న చలో విద్యుత్ సౌద గోడపత్రికను సోమవారం కమలాపూర్ మండల కేంద్రంలో జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. టీ వీ ఏ సి, జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టిన హైదరాబాదులోని విద్యుత్ సౌద కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆర్టిజన్ కార్మికుల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ముందు డిమాండ్ ను పెట్టి చలో విద్యుత్ సౌద కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, కార్యక్రమం విజయవంతానికి ఆర్టిజన్ కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు. ఈ గొడవ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు జీవన్ కుమార్, కోడెపాక రవీందర్, అమనుల్లా, భాస్కర్, వేణు, వినయ్ కుమార్ న్నారు.

# కెసిఆర్ ప్రజల మనిషి, అందరివాడు..

**-భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి,**

**శాయంపేటఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. ఆయన శాయంపేటలోని అంబేద్కర్ కూడలిలో కేసీఆర్ జన్మదినం పురస్కరించుకొని భారీ కేక్ కట్ చేశారు. పండ్లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ జన్మదినం రాష్ట్రవ్యాప్తంగా కాకుండా దేశవ్యాప్తంగా జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజా సమస్యలపై కెసిఆర్ నిర్విరామంగా కృషి చేసినట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి పది సంవత్సరాలు సీఎంగా ఉండి అనేక జనరంజక సంక్షేమ పథకాలు అందించినట్లు తెలిపారు. కరువుతో ఉన్న రాష్ట్రాన్ని పచ్చటి తెలంగాణ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసిఆర్ కే దక్కుతుందని అన్నారు. భగవంతుడు కెసిఆర్ కు మంచి ఆరోగ్యాన్ని పరిపాలన దక్షతను ఇవ్వాలని ఆకాంక్షిస్తున్నట్లు స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వానికి రాబోయే ఎన్నికలలో ప్రజలు మంచి గుణపాఠం చెప్పాలని కోరారు. అనంతరం గోవిందపూర్ సమీపంలోని బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసి శ్రావణ్ ఫామ్ హౌస్ లో మొక్కను నాటి నీళ్ళు పోశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ లతా లక్ష్మారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు గంగుల మనోహర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, యూత్ అధ్యక్షులు మోహన్, మాజీ సర్పంచులు ప్రసాద్, గజ్జెల లావణ్య రాజు, పోతు సుమలత రమణారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ సుమన్, మాజీ కో ఆప్షన్ సభ్యులు మొహినుద్దీన్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ నందం, నాయకులు గంట శ్యాంసుందర్ రెడ్డి, ప్రవీణ్, దుంపల మహేందర్రెడ్డి, కిరణ్, బాబు, శ్రీనివాస్, మధుకర్, లక్ష్మణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు. 53



# ప్రజావాణి వినతుల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ ప్రావిణ్య..**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన వినతుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఆర్వో వై. వి. గణేష్ వినతులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 70 వినతులను ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రజలు అందించిన వినతులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, డీఆర్డీవో శ్రీను, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు. 67

# అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండాలి,

**- ఎమ్మెల్యే జీఎస్సార్,**



**శాయంపేట ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మండలంలోని కొప్పుల గ్రామంలో మూడు రోజుల నుండి పండుగ వాతావరణంలో శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ సమేత సీతలాంబ బొడ్రాయి మరియు పోచమ్మ తల్లి విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవ వేడుకలు జరుగుతున్నాయి, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పాల్గొనగా అర్చకులు, గ్రామస్తులు, ఆలయ కమిటీ నిర్వాహకులు, కాంగ్రెస్ నేతలు డప్పుచప్పుళ్లు, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీలక్ష్మీ, భూలక్ష్మీ సమేత సీతలాంబ(బొడ్రాయి) మరియు శ్రీ పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. కొప్పుల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 60

# ఎల్కతుర్తి అంగన్వాడి సెంటర్ వన్ పోషక ఆహార అవగాహన సదస్సు

**- గర్భిణీ స్త్రీలు తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి..**

**- అంబాల విజయ ఆధ్వర్యంలో..**

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సోమవారం రోజున అంగన్వాడి సెంటర్ వన్ అంబాల విజయ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలు తమ ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి పోషక విలువలు కలిగిన ఆహారం చాలా ముఖ్యమైనదని పండ్లు కూరగాయలు తృణధాన్యాలు ప్రోటీన్లు కాలుష్యం అధికంగా ఉండే ఆహార పదార్థాల తీసుకోవాలి ఆహారాన్ని తీసుకునే ముందు చేతులను హ్యాండ్ వాష్ ను ఉపయోగించి శుభ్రం చేసుకోవాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు తగిన నిద్ర అవసరమని రోజు రాత్రి 8 గంటలకు పడుకోవాలి పిల్లల పెంపకం ఒక సవాలు తో కూడిన ది అదే సమయంలో ఎంతో సంతృప్తికరమైన పని,పిల్లలకు సామతుల్య ఆహారాన్ని అందించడం చాలా ముఖ్యం వారి ఆహారంలో పండ్లు కూరగాయలు ప్రోటీన్స్ పాల ఉత్పత్తులు ఉండేటట్టు చూడాలని పిల్లలకు భోజనం చేసే వేళలను క్రమబద్ధీకరించాలని పిల్లలు నీరు ఎక్కువ తాగేలా చూడాలని తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివో లు పిల్లల తల్లిదండ్రులు గర్భిణీలు బోనగిరి రమాదేవి, పాములపర్తి రత్నకుమారి, గోరింటాల దేవేంద్ర, శనిగరం స్వరూప, బొజ్జ రాణి, కందుకూరి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు59

## నూతన ఎంపీడీఓ ను కలిసిన బిఆర్ఎస్ నాయకులు



**దామెర, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
దామెర నూతన ఎంపీడీఓ గా బాధ్యతలు చేపట్టిన గజ్జెల విమల ను బిఆర్ఎస్ నాయకులు కలిశారు. సోమవారం పూల బుకే ఇచ్చి మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులను నాయకులు ఎంపిడీవో కు వివరించారు. బొల్లు రాజు, గండు రామకృష్ణ, జాకీర్ అలీ, దాడి మల్లయ్య, గరిగె కృష్ణమూర్తి, పుల్యాల రఘుపతిరెడ్డి, సంగనబోయిన కిరణ్ తదితరులు ఉన్నారు. 56

## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్న నికి పాల్పడ్డ సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గట్ల నర్సిం గాపూర్ గ్రామంలో రాచర్ల బక్కయ్య అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజీఎంకు తరలించారు. తన భూమి తనకు పట్టా చేయాలని రాచర్ల బక్కయ్య అదే గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రాచర్ల సారయ్య ఇంటి ముందు పురుగుల మందు డబ్బాతో వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డా డు. రాచర్ల సారయ్య అక్రమంగా తన భూమిని పట్టా చేసు కున్నాడని గతంలో పలు పంచాయతీలు జరిగినప్పటికీ పట్టించుకోకపోవడంతో, విరక్తి చెంది ఆత్మహత్యకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. 52

## సాతూరి వెంకన్న మాదిగను పరామర్శించిన జెఎస్ఆర్



**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండలంలోని దామెర గ్రామానికి చెందిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాతూరి వెంకన్న మాదిగ పెరాలసిస్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు హుస్నాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి జెఎస్ఆర్ సోమవారం రోజున భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మంతుర్తి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో దామెర గ్రామానికి వెళ్లి పరామర్శించి జెఎస్ఆర్ ఈ సందర్భంగా జెఎస్ఆర్ (జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి) మాట్లాడుతూ చిన్నతనంలోనే కుటుంబ స్వలాభం కోసం కాకుండా జాతికి జరుగుతున్న అన్యాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ స్థాపించినటువంటి దండోరా ఉద్యమంలో క్రియాశీలక పాత్ర వహించి జాతికి అందవలసిన ఫలాలు చివరి దశలో జరుగుతున్నటువంటి మహోన్నతమైన ఉద్యమం కోసం శ్రమిస్తున్న క్రమంలో పెరాలసిస్ వ్యాధి రావడం చాలా బాధాకం మైన విషయం అని అతి త్వరలోనే ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ తో కలిసి మరోసారి వస్తామని అన్నారు అదేవిధంగా ఉద్యమ కార్యచరణ లో భాగంగా పర్యటిస్తున్నటువంటి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాప కులు మందకృష్ణ మాదిగతో జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి చరవాణిలో మాట్లాడి ఇవ్వ గా 30 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో మీ యొక్క శ్రమ గుర్తుందని సహాయ సహకారాలు అందించే విషయంలో ఎంతో కొంత సమకూరుస్తానని మందకృష్ణ మాదిగ హామీ ఇచ్చారని తెలిపారు . బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కేంద్రంలో ఘనంగా కె.సి.ఆర్ జన్మదిన వేడుకలు



**భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**
తెలంగాణా రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదినం సందర్భంగా భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి అర్బన్ బి. ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేసి, మొక్కలు నాటి, జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పండ్లు పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ పార్టీ అర్బన్ ప్రెసిడెంట్ కటకం జనార్ధన్, మాజీ ఎంపీపీ , జిల్లా నాయకులు రఘుపతి రావు మరియు మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్యమ నాయకుడిగా సమైక్య ఆంధ్రప్రదేశ్ లో, ఆంధ్ర పాలకుల చేతిలో తెలంగాణా కి జరుగుతున్న అన్యాయానికి వ్యతిరేకం గా తెలంగాణా రాష్ట్ర సమితి ని స్థాపించి 14 సంవత్సరాలు తెలంగా ణా రాష్ట్రము కోసం శాంతియుతంగా ఉద్యమం నడిపి,తెలంగాణా రాష్ట్రము సాధించి , సాధించిన రాష్ట్రానికి తొలి ముఖ్యమంత్రి గా భారతదేశం లో ఏ రాష్ట్రము లో లేని విదంగా అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తెలంగాణా రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసారని అన్నారులి. ముఖ్యంగా సమైక్య పాలనలో నిర్లక్ష్యనికి గురికాబడిన నీళ్ళు, నిధులు,నయామకాలు అనే నినాదం తో కాళేశ్వరం, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, సీతారామ ప్రాజెక్ట్, ఇంకా అనేక ప్రాజెక్ట్స్ నిర్మించి, రైతుల కి రైతు బంధు, రైతు బీమా మరియు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడం జరిగింది అన్నారు. అదేవిదంగా తెలంగాణా వచ్చిన తరువాత హైదరాబాద్ ని విశ్వనగరంగా తీర్చి దిద్ది రంగం లో హైదరాబాద్ ని దేశం లో ముందు వరుసలో ఉంచారాని అన్నారు, అంతేకాక కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి కలెక్టరేట్ లు, కార్యాలయాలు నిర్మించి, జిల్లాకొక మెడికల్ కాలేజీ నిర్మించిన ఘనత కెసిఆర్ గారిది అని కొనియాడారు. దేశంలోనే తలసరి ఆదాయం లో తెలంగాణా రాష్ట్ర మొదటి స్థానం లో ఉంది అంటే కెసిఆర్ వల్లే అని అన్నారు. రాష్ట్ర సాధించాక వైద్య రంగంలో, ఇన్ఫరే మషన్ టెక్నాలజీ లో, విద్యారంగం లో మరియు పోలీస్ శాఖలో అనేక ఉద్యోగ నియామకాలు చేపట్టడం జరిగింది అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో జిల్లా నాయకులు బుర్ర రమేష్, కొత్త హరిబాబు, బండారి రవి లతో పాటు మాజీ కౌన్సిలర్స్, కో ఆప్షన్ మెంబెర్స్, జిల్లా మరియు అర్బన్ పార్టీ నాయకులు, యువజన, మహిళా, మైనారిటీ ,వార్డ్ అధ్యక్షులు పాల్గొన్నారు.



## జన హృదయ నేతకు జన్మదిన శుభాకాంక్షలు

- బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ సూచన మేరకు..
- ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు నిర్వహించిన ఎల్కతుర్తి మండల పార్టీ బి ఆర్ ఎస్ నాయకులు.
- మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్ ఆధ్వర్యంలో...




**ఎల్కతుర్తి ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద కేక్ కట్ చేసి అనంతరం పండ్లు పంపిణీ చేశారు అలాగే కార్మెల్ స్కూల్లో పండ్లు పంపిణీ చేసిన అనంతరం సొసైటీ ఆవరణలో చెట్లు నాటి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష కలగానే మిగిలిపోతున్న తరుణంలో టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేసి ఉద్యమ నాయకులుగా ముందుండి ప్రజాక్షేత్రంలో శాంతియుతంగా తెలంగాణ కోసం సంబంధ వర్గాల ప్రజలను ఏకం చేసి తెలంగాణ రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మహా నాయకులు కెసిఆర్ అన్నారు సాధించిన తెలంగాణను రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దారు అని అన్నారు. మున్ముందు మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని నిండు నూరేళ్లు జీవించాలని హృదయపూర్వకంగా 71 వ జన్మదిన శుభాకాంక్షలు మండల పార్టీ పక్షాన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్, శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ మునిగడ్డ శేషగిరి, రైల్వే బోర్డు సభ్యులు యేల్లూరీ స్వామి, మాజీ ఎంపీపీ మేకల స్వప్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు చెవుల తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు సాతూరి శంకర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్, వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, కుర్ర సాంబమూర్తి గౌడ్, దేవేందర్రావు, వెంకటేష్ యాదవ్, అంబాల రాజ్ కుమార్, చెవుల కొమురయ్య, ప్రేమ్ సాగర్ రావు, వేముల శ్రీనివాస్, నవీన్ రావు, బాపూరావు, రవీందర్, రాజేందర్, భగవాన్ గౌడ్, సురేష్ యాదవ్, తిరుపతి, రాజారాం, ప్రవీణ్ కుమార్, సందీప్, కార్తీక్, సతీష్, మహిళ నాయకులు మేరీ, భాగ్య, అనూష, రజిత, కెసిఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు49

## కాంగ్రేస్ నాయకుని అంతిమ యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే, కుడా చైర్మన్..



**ఆత్మకూరు, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, మత్స్యశాఖ మాజీ చైర్మన్ భయ్యా తిరుపతి ఆదివారం గుర్తు తెలియని వాహనం ఢీకొనటంతో మృతి చెంద గా..సోమవారం అతని అంత్యక్రియ లు స్వగ్రామమైన ఆత్మకూరులో జరి గాయి. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి నివాళులు అర్పించారు. భయ్యా తిరు పతి పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించి కుటుం బ సభ్యుల ను ఓదార్చారు. అనంతరం అంతిమ యాత్రలో కుడా చైర్మన్ ఇనగాల వెంక ట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. కుడా చైర్మన్ మాట్లాడ ుతూ.. కాంగ్రెస్ పార్టీకి తిరుపతి చేసిన సేవలను స్మరించుకు న్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణ కలిగిన కార్యకర్త అని పేర్కొన్నారు. వివిధ హోదాల్లో పనిచేసి కీలక పాత్ర పోషించారని కొనియాడారు. మండలంలో మంచి కార్యకర్తను కోల్పోయామని అన్నారు. ఆయన కుటుంబానికి పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని పేర్కొన్నారు.

## పెద్దగట్టు లింగమంతుల స్వామి దర్శనముకు కదిలిన యాదవులు

**పాలకుర్తి ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):**
యాదవుల ఆరాధ్య దైవం పెద్దగట్టు లింగమంతుల స్వామి దర్శనముకు తరలి వెళ్లిన యాదవులు మండ లంలోని వావిలాల గ్రామం నుండి పెద్దగట్టు లింగమంతుల స్వామి దర్శనముకు జనగామ జిల్లా మార్కెట్ కమిటీ చైర్మన్ శివరాజ్ యాదవ్ సోమవారం జాతరకు యాదవులతో అంగరంగ వైభవంగా డబ్బు చప్పులు, బోనాలు, నృత్యాలతో తరలి వెళ్లి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించినారు. ఈ సందర్భంగా బనుక శివరాజ్ యాదవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం దేవాల యాల అభివృద్ధికి కృషి చేస్తుందని,యాదవుల ఆరాధ్య దైవమైన లింగమంతుల దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు, ఈ కార్యక్ర మంలో అఖిల భారత యాదవ సంఘం జిల్లా నాయకులు చిలివేరి కృష్ణమూర్తి యాదవ్ , పాండు కృష్ణ యాదవ్,అఖిల భారత యాదవ సంఘం మండల అధ్యక్షుడు సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు చిలువేరు వీరన్న యాదవ్, యూత్ అధ్యక్షుడు శీల లింగన్న, యాదవ్, గ్రామ పెద్ద గొల్ల సుడిద వీరన్న యాదవ్, చార గొల్ల శీల మల్లయ్య యాదవ్, పన్నబోయిన లింగయ్య యాదవ్, శీల సంపత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ ప్రభుత్వంలో వాగులు ఎడారి



**టేకుమట్ల ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** మండలంలోని రామకృష్ణాపూర్(టి) గ్రామంలో చెక్ డ్యామ్ ను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సమైక్య పాలనలో నిర్లక్ష్యానికి నీళ్లు నిధులే నిదర్శనం అని అన్నారు. చలివాగులో చెక్ డాం నీళ్లు లేక పంటలు ఎండిపోయి బోర్లు కూడ ఎత్తిపోయే పరిస్థితికి వచ్చిందని కాంగ్రెస్ ప్రభుత్వం పై మండిపడ్డారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో పంట పొలాలను రక్షించాలి రైతులను ఆదుకోవాలనె సంకల్పంతో వాగులో చెక్ డ్యాములు నిర్మించారు అని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఏ కాలంలో చూసిన నీరు ఏరులై పారుతుండేది అని అన్నారు. ఎన్నో గొప్పలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని అన్నారు. రైతుబంధు,రైతుబీమా, రైతురుణమాఫీ, రైతులకు పంట పొలాలలకు చలి వాగులోకి నీరు అందించాలనె సోయి కూడా లేకుండా పోయిందని అన్నారు. కెసిఆర్ ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పథకాలు పెట్టి రైతే రాజు అనే సంకల్పంతో కేసీఆర్ ప్రభుత్వం చేసిందన్నారు కానీ ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులు అరిగోస పడుతున్నారు అని అన్నారు. ఇప్పటికైనా చలివాగులో నీరు అందించి రైతులను పంట పొలాలను ఆదుకోవాలని లేనిపక్షంలో బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిలబడి ప్రభుత్వంపై పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీపీ రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్ల రవి గౌడ్,ప్రధానకార్యదర్శి ఆకునూరి తిరుపతి, ఎంపీటీసీ లు పోతనవేణి ఐలయ్య, అది రఘు,వెంకటేశ్వర రెడ్డి, బందెల నరేష్,దొడ్ల కోటి,సర్పంచులు ఉద్దమారి మహేష్, ఉమేందర్రావు,చదువు మహేందర్ రెడ్డి,కందుల దేవేందర్,పొన్నం చెంద్రయ్య,నేరెళ్ల రామకృష్ణ గౌడ్,ఎండి అఫ్జల్,అక్రమ్,ప్రభాకర్ రావు,స్వామి, శంకర్,పాలుగోన్నారు. 25

## అంగరంగ వైభవంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు..

**-కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చి స్వీట్స్ పంపిణీ చేసిన నాయకులు**



**సంగెం,పిబ్రవరి17(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి సారంగపాణి ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి కేసీఆర్ కి సంగెం మండల ప్రజల పక్షాన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి మొక్కలు నాటారు.. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్ రావు,మండల ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య,జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పులుగు సాగర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కక్కెర్ల సదానందం,మండల మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండేటి బాబు,మాజీ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,జిల్లా,మండల నాయకులు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు28

## ప్యాక్స్ చైర్మన్ పదవి కాలం పొడిగింపు పై మంత్రికి కృతజ్ఞతలు



**భూపాలపల్లి బ్యూరో పిబ్రవరి17(ప్రజాజ్యోతి):** ప్యాక్స్ చైర్మన్ పదవి కాలం పొడగించిన సందర్భంగా సోమవారం రోజున మంథని కేంద్రంలో రాష్ట్ర ఐటీ, భారీ పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ని మహాదేవపూర్ ప్యాక్స్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి మరియు మంథని నియోజకవర్గం లోని వివిధ మండలాల ప్యాక్స్ చైర్మన్ లు కొత్త శ్రీనివాస్, ఇనగంటి భాస్కర రావు, బయ్యపు మనోహర్ రెడ్డి లు కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు.

# భూపాలపల్లిలో స్మార్ట్ పాయింట్ మాయాజాలం

**-దొంగ బిల్లులతో కుచ్చుటోపి.**
**కొనుగోలు చేసిన వస్తువుల బిల్లులో అదనంగా రూ.1285లు.**
**-ఆశ్చర్యానికి గురైన వినియోగదారుడు.**
**షాపు నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్.**

**భూపాలపల్లి టౌన్,ప్రజా జ్యోతి,ఫిబ్రవరి 17.** భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని మంజూరునగర్ శివారులో గల రిలయన్స్ కంపెనీకి చెందిన స్మార్ట్ పాయింట్ లో మాయాజాలం, వినియోగదారులను అయోమయానికి గురి చేస్తుంది. వినియోగదారులు కొనుగోలు చేసిన నిత్యవసర సరుకులతో పాటు, కొనుగోలు చేయని సరుకుల బిల్లు కూడా అదనంగా పడుతుండడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. దొంగ బిల్లులతో వినియోగదారులకు కుచ్చుటోపి వేస్తుంది. ఓ వినియోగదారుడు కొనుగోలు చేసిన వస్తువుల బిల్లులో అదనంగా రూ. 1285లు వేయడాన్ని గుర్తించడం సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మైసమ్మ కాలనీకి చెందిన టి.సుధాకర్ అనే వినియోగదారుడు నిత్యవసర వస్తువుల కొనుగోలు కోసం ఆదివారం సాయంత్రం మంజూరునగర్ శివారులోని రిలయన్స్ కంపెనీకి చెందిన స్మార్ట్ పాయింట్ షాప్ కు వెళ్లాడు. కాగా షాపులో అవసరమైన సరుగులను కొనుగోలు చేసి కౌంటర్ వద్దకు వెళ్లగా, అక్కడే ఉన్న షాపులోని వర్కర్ కౌంటర్ వద్ద సరుకులన్నింటికీ బిల్లు వేయగా రూ. 4813లు బిల్లు అయింది. టోటల్ బిల్లు రశీదు తీసుకొని మొత్తం చెల్లించి సరుకులను సుధాకర్ తీసుకొని ఇంటికి వెళ్ళాడు. అయితే బిల్లు ఎక్కువగా వచ్చిందని అనుమానం వచ్చిన వినియోగదారుడు సుధాకర్ వెంటనే సరుకులను, వాటి బిల్లును చెక్ చేసి చూడగా రూ. 1285 లు అదనంగా బిల్లులో ఉన్నట్లు గుర్తించాడు. వెంటనే సరుకలను తీసుకొని షాపు నిర్వాహకుల వద్దకు వెళ్లగా సీసీ కెమెరాలు తనిఖీ చేసి చూశాడు. బిల్లులో అదనంగా రూ. 1285 ఎలా వచ్చిందో తెలియదని, సీసీ కెమెరాలు మళ్లీ తనిఖీ చేస్తామని నిర్లక్ష్యపు సమాధానం చెప్పాడు. చివరికి చేసేది లేక తమదే పొరపాటు జరిగిందని, రైస్ బ్యాగ్ బిల్లు అదనంగా పడిందని ఆ వస్తువు తీసుకోకుండా బిల్లు ఎలా పడిందో అర్థం కావడం లేదని చెప్పాడు. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన వినియోగదారుడు షాపు నిర్వాహకులను నిలదీశాడు. ఎంతో నమ్మకంతో షాపుకు వస్తే ఇలాంటి మోసం చేస్తారా, ఇలా రోజుకు ఎంతమంది వినియో గదారులను మోసం చేస్తున్నారని ప్రశ్నించారు. నిర్వాహకుల తప్పిదం పై అధికారు లు చర్యలు తీసుకోవాలని బాధితుడు డిమాండ్ చేశారు. ఈ విషయంపై వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ కు ఫిర్యాదు చేయగా షాపు వద్దకు చేరుకుని తనిఖీ చేశారు.

**- వినియోగదారులను మోసం చేయడం నేరం..**
**- వినియోగదారుల హక్కుల కమిషన్ చైర్మన్ గోవర్ధన్..**

వినియోగదారులను మోసం చేయడం నేరమేనని వినియోగదారుల హక్కుల కమిషన్ జిల్లా చైర్మన్ గోవర్ధన్ అన్నారు. స్మార్ట్ పాయింటు లో జరిగిన అదనపు బిల్లు మోసంపై ఫిర్యాదు అందగా ఆయన సోమవారం షాపును తనిఖీ చేశారు.



ఈ విషయంపై బాధిత వినియోగదారున్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్థానిక విలేకరులతో చైర్మన్ గోవర్ధన్ మాట్లాడుతూ వినియోగదారులకు వినియోగదారుల హక్కుల కమిషన్ అండగా ఉంటుందన్నారు. ఈ విషయంపై పూర్తి సమాచారం సేకరించి రాష్ట్ర వినియోగదారుల హక్కుల కమిషన్ కు అందజేసి తగు చర్యలు తీసుకునేలా పాటుపడతానని ఆయన తెలియజేశారు.



## మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి కె.సి.ఆర్ జన్మదిన సందర్భంగా తండావాసులకు దుప్పట్లు పంపిణీ.



**రాయపర్తి, ఫిబ్రవరి 17(ప్రజాజ్యోతి):** బి.ఆర్.ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే.సీ.ఆర్ జన్మదినం సందర్భంగా సోమవారంరాయపర్తి మండలం జెతురం తండా గ్రామ పంచాయతీ పరిధిలో నీ రావుల తండా లోని 35 కుటుంబలకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణి చేసినఎస్. ఆర్ .ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మాజీ ఎం.పి.టీ.సీ ఐత రామ్ చందర్, మండల పార్టీ నాయకులు గజవెల్లి ప్రసాద్, పరుపాటి రవీందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, లేతకుల మహేందర్ రెడ్డి, చందు రామ్, గబ్బేట యాకయ్య, కోలా సంపత్, ఎల్లస్వామి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**మంగపేట, ఫిబ్రవరి 17(ప్రజా జ్యోతి ):** మంగపేట మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో భారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి,అనంతరం మొక్కలు నాటిన కెసిఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, జిల్లా నాయకులు తాటి కృష్ణ , మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,, సీనియర్ నాయకులు చిలకమర్రి రాజేందర్, చిలకమర్రి లక్ష్మయ్య, చిట్టీమల్ల సమ్మయ్య, కర్రీ శ్యాంబాబు, శంకర్,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, పూజారి శ్రీనివాస్ , జిల్లా మహిళ నాయకురాలు, కొమరం ధనలక్ష్మి, గ్రామ కమిటీ అధ్యక్షులు, రావుల రమణ, ఎగ్గడి అర్జున్, బాలకృష్ణ, రాంబాబు, సాంబులు, ఉడుగుల శ్రీనివాస్, పుల్లారావు, పాండ శ్రీను, పిఏసిఎస్ డైరెక్టర్లు అచ్చ సత్యనారాయణ, పార్టీ నాయకులు, చక్రధర్, కోరం నర్సింహాలు, నిమ్మగడ్డ ప్రవీణ్ , పూసల నర్సింహారావు, దిగొండ బాబు, నరేందర్,కర్రీ శ్రీను, హుసేన్,మూగల రమేష్, సాంబయ్య, చందర్ రావు,పిల్లలమర్రి వేణు, ముప్పా రాపు సందీప్ ,సోషల్ మీడియా వారియర్స్, గుడివాడ శ్రీహరి, పూజారి సతీష్, కర్రీ రాంమోహన్, మూగల రాము, మునిగాల నరేష్, గణేష్, గంధం కిషోర్ ,వివిధ హోదలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ తోలి ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు నిర్వహించిన బిఆర్ఎస్



**గణపురం ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):** గణపురం రూరల్ తెలంగాణ ఉద్యమ నేత, తెలంగాణ రాష్ట్ర సాధకులు,తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు, బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా గణపురం మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కెసిఆర్ గారి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు..
అనంతరం కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణి చేసారు ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు పులుసాని లక్ష్మీనరసింహారావు మండల అధ్యక్షులు మోతీ కరుణాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ తోట శ్రీనివాస్ మాజీ సర్పంచ్ పెంచాలా రవీందర్ మాజీ సర్పంచ్ కట్ల శంకరయ్య సీనియర్ నాయకులు బైరాగాని కుమారస్వామి యూత్ నాయకులు గాజర్ల చింటూ తదితరులు పాల్గొన్నారు.

## బాల్ నాయక్ తండాలో దుర్గమ్మ దేవాలయానికి 50 బస్తాల సిమెంటు ఇసుక అందించిన ఎస్.ఆర్.ఆర్. చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి.



**రాయపర్తి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**
రాష్ట్ర మాజీ మంత్రివర్యులు, పాలకుర్తి బి.ఆర్.ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారంరాయపర్తి మండలం బాలునాయక్ తండా గ్రామంలోస్థానిక నాయకులు, గ్రామ కమిటీ వినతి మేరకు స్థానిక దుర్గమ్మ ఆలయం లో ప్రత్యేక పూజలు చేసి, నిర్మాణంలో ఉన్న హనుమాన్ దేవాలయం నికి ఎస్. ఆర్. ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 బస్తాలు సిమెంట్, ఇసుక ను తక్షణమే ఇస్తా అని హామీ ఇచ్చినఫౌండేషన్ చైర్మన్, బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపటి శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమం లో రాయపర్తి మండల మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్ మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి,లేతకుల మధుకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు జగన్, నలామాష సారయ్య, గూబ ఎల్లయ్య స్థానిక నాయకులు , తదితరులు పాల్గొన్నారు. 12

## వంగర కైలాస క్షేత్రాన్ని ప్రభుత్వ నిధులతో శివరాత్రి నిర్వహించాలి

**-పీవీ మదన్మోహన్**



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**
. భారతరత్న పీవీ నరసింహారావు స్వగృహంలో వెలసిన కాకతీయ కాలంనాటి కైలాస కళ్యాణి క్షేత్రం నిధులు లేక అభివృద్ధి కొరవడుతుందని స్థానిక నాయకులు పివీ కుటుంబీకులు, దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పివి మదన్మోహన్ మంత్రికి పొన్నం ప్రభాకర్ రాష్ట్ర రవాణా శాఖ మాత్యుల కు విన్నవించారు. ఈ సందర్భంగా పివి మాదన్మోహన్ మాట్లాడుతూభారతరత్న "పి.వి.నరసింహారావు స్వస్థలం వంగర గ్రామంలో వెలసిన కాకతీయ కాలం నాటి కైలాస కళ్యాణి క్షేత్రంలో రానున్న శివరాత్రి వేడుకల కొరకు గ్రామ పంచాయతీ నిధులతో వేడుకల నిర్వహణ కాకుండా ప్రభుత్వ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో నిధులు కేటాయించి శివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించాలని కోరారు. 50

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన ఏవివి విద్యార్థి



**వరంగల్ సిటీ, ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి):**
నగరంలోని ఏవివి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి టీ కరుణాకర్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈనెల 14వ తేదీన జేఎన్ఎస్ హన్మకొండ నందు నిర్వహించిన వరంగల్ జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో అండర్ 16 సంవత్సరాల షార్ట్ పుట్ విభాగంలో కరుణాకర్ ద్వితీయ స్థానం సాధించి ఈనెల 18 మరియు 19 తేదీలలో ఉస్మానియా యూనివర్సిటీలో జరుగబోయే 11వ తెలంగాణ యూత్ ఛాంపియన్షిప్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. ఏ. భుజేందర్ రెడ్డి తెలిపారు. కరుణాకర్ ను ఉద్దేశించి చదువుతోపాటు ఆటలు బాగా ఆడి పాఠశాలకు మరియు జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. పాఠశాల ఆవరణలో కరుణాకర్ ను పాఠశాల అకాడమిక్ కోఆర్డినేటర్ టి. వాసుదేవులు, ఉపాధ్యాయ బృందం నవీన్, సంధ్యారాణి, విజయలక్ష్మి, భాగ్యలక్ష్మి, రమాదేవి, వీరేశలింగం, భాస్కర్, సురేష్, వసంత రాణి, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ మహేందర్, రాజశేఖర్ లు మరియు జూనియర్ కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బరుపాటి గోపిం అభినందించారు.

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఝాన్సీ రెడ్డిల కుటుంబం పై మాట్లాడే నైతిక అర్హత బి. ఆర్. ఎస్.నాయకులకు లేదు.

**- విధి నిర్వహణలో ఉన్న పోలీసులపై అసభ్యంగ ప్రవర్తించినందులకే కేసు నమోదు.**




**రాయపర్తి ,,ఫిబ్రవరి 17 (ప్రజాజ్యోతి) :**
పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలుయశస్విని ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఇటీవల కాలంలో మైలారం గ్రామంలో దుర్గమ్మమారమ్మ గ్రామ దేవతల ఉత్సవాల సందర్భంగా బీ.ఆర్.ఎస్ .పార్టీ నాయకులు,విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దురుసుగా ప్రవర్తించినా, వారిపై పోలీసులు కేసు నమోదు చేయగా బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు,నిన్న సమా వేశం నిర్వహించి,ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పై మాట్లాడిన అసభ్య మాటలను ఖండిస్తూ నిర్వహించిన మీడియా సమా వేశం మండల పార్టీ అధ్యక్షులు ఈదు లకంటి రవీందర్ రెడ్డి ఆధ్వర్య ంలో నిర్వహించడం జరిగింది .ఇటీవ ల దుర్గమ్మ మారమ్మ ఉత్సవాలలో మైలారం గ్రామంలోని ఆలయానికి వస్తున్న ఎమ్మెల్యే యశశ్విని ఝాన్సీ రెడ్డి వాహనాన్ని బీ.ఆర్.ఎస్ ఆకతాయిలు, అడ్డుకొని,ఎమ్మెల్యే పైన భౌతిక దాడికి దిగాలని ప్రయత్నించగా,పోలీస్ అధికారులు అదుపు చెప్తున్న సందర్భంలో విధి నిర్వహణలో ఉన్న, పోలీస్ అధికారులపై అసభ్యము గా,ప్రవర్తిచడంతో, పోలీస్ అధికారులు,కేసు నమోదు,చేయడం జరిగింది. తొర్రూర్ బ్లాక్ అద్యక్షులు జాటోత్ హామ్య నాయక్,మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, వర్ధన్న పేట వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య అన్నారు. నిన్న బీ.ఆర్.ఎస్ నాయకులు ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి పై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలనూ ఖండిస్తున్నామని,ఝాన్సీ రెడ్డి కుటుంబం గురించి మాట్లాడే నైతిక అర్

## ఆర్ అండ్ బి రోడ్డు పనుల పేరుతో పంట పొలాలను గండి కొడుతున్న కాంట్రాక్టర్

**- తవ్వకాలతో రైతుల పైపులైన్ డ్యామేజ్**
**- రోడ్డు పనులపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసిన రైతులు**



**వర్ధన్నపేట ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**
ఇష్టఅనుసారంగ ఆర్ అండ్ బి రోడ్డు పనులు, రోడ్డుకు ఇరువైపులా జెసిబి తో పొలాలను గండి కొడుతున్న కాంట్రాక్టర్, తవ్వకాలతో రైతుల పైప్ లైన్ డ్యామేజ్, రైతులు అడిగితే మాకు పర్మిషన్ ఉంది , మేము ఇలాగే తీస్తాము కాంట్రాక్టర్ మాట తీరు, జిల్లా కలెక్టర్కు రైతుల ఫిర్యాదు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామం నుండి చంద్రు తండ, రామ్ దాన్ తండా, పర్వతగిరి గ్రామాలకు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు పనులు జరుగుతున్న క్రమంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న పంట పొలం లో కాంట్రాక్టర్ మట్టి తీయడంతో పంట పొలాలు చెల్లాచెదురై భారీ నష్టం వాటిల్లుతుందని. సర్వేనెంబర్ 482 //4-484/2-484/1-గల భూమి రైతులు పెంచాల శ్రీనివాస్, నరసయ్య, రాజు చుట్టుపక్కల రైతులు ఆరోపించారు. రోడ్డుకు మట్టి బయట నుండి తీసుకువచ్చి పోయవలసిన కాంట్రాక్టర్ పంట పొలాల నుండి తీయడం వలన రైతులు బావుల నుండి పైప్లైన్ వేసిన పైపులు పగిలిపోయి భారీ నష్టం జరిగిందని అన్నారు. కాంట్రాక్టర్కు ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వినడం లేదని రైతులు అన్నారు. రోడ్డు సెంటర్ నుండి 33 ఫీట్లు తీయవలసిన నిబంధన ఉంది. కానీ వన్ సైడ్ 38 ఫీట్లు తీస్తున్నారని బాధిత రైతులు జిల్లా కలెక్టర్కు ఆర్ అండ్ బి రోడ్డు పనులపై ఫిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే రోడ్డు పనులపై పర్యవేక్షణ చేసి మాకు న్యాయం చేయాలని రైతులు కోరారు... **ఆర్ అండ్ బి. డి ఈ వివరణ..,.** రోడ్డు పనులు జరుగుతున్నాయి వాస్తవమే, రోడ్డు సెంటర్ నుండి ఎటు 33 ఫీట్లు తీయడానికి రోడ్డు పర్మిషన్ ఉంది. 33 ఫీట్ల కంటే ఎక్కువగా తీస్తే రైతులు కంప్లైంట్ చేయవచ్చు నేను వెళ్లి రోడ్డు పనులను పర్యవేక్షిస్తాను. మట్టి రైతుల పొలం నుండి కాంట్రాక్టర్ తీయవద్దని చెప్తాను. మట్టి బయట నుండి తీసుకువచ్చి పోయాలి. రోడ్డుపై మిషన్ భగీరథ గేట్ వాల్ ప్రమాదంగా ఉందని అడగగా, మిషన్ భగీరథ డిపార్ట్మెంట్కు లెటర్ ఇచ్చాము వారు ఎప్పుడు తీస్తారు చూడాలి అన్నారు. మళ్లీ కూడా వారికి చెప్తాము ప్రమాద హెచ్చరిక రెడ్ స్టిక్కర్ కూడా అక్కడ పెట్టిస్తాము అని డి ఈ వివరణ ఇచ్చారు...

## కేసీఆర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ రవిచంద్ర



రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ తొలి ముఖ్యమంత్రి,బీఆర్ఎస్ అధ్యక్షులు, తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర రావును కలిసి హృదయపూర్వక పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీ రవిచంద్ర సోమవారం మధ్యాహ్నం మర్కూక్ మండలం ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి కేసీఆర్ గారిని కలిసి పుష్పగుచ్ఛమిచ్చి హృదయపూర్వక శుభాకాంక్షలు చెప్పారు.

## మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన బి.అర్.ఎస్ నాయకులు





**రాయపర్తి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**
రాయపర్తి గ్రామ బి.ఆర్.ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారంభారత రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్ రావు 71వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని బి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ ఆధ్వర్యంలో రాయపర్తి శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం రాయపర్తి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు పండ్లు పంపిన చేసి ఉద్యమ నాయకునికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపినబి.ఆర్.ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్ రాయపర్తి గ్రామ మాజీ సర్పంచ్ గారే నర్సయ్య రాయపర్తి గ్రామ మాజీ ఎం.పీ.టీ.సీ ఐత రాంచందర రాయపర్తి గ్రామ బి.అర్.ఏస్. పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ యాదవ్ బి.అర్.ఏస్. పార్టీ మండల ముఖ్య నాయకులు బందెల బాలరాజు ,ఉబ్బని సింహాద్రి, చిన్నల ఉప్పలయ్య,చందు సతీష్,సంకినేని ఎల్లస్వామి,గారే బాబు, గారే వెంకన్న, గుగులోతు దేవా, గారే విష్ణు, గారే యాకుబ్ పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎవరు ఎన్నికల ప్రచారాల్లో పాల్గొనవద్దు.



**రాయపర్తి, ఫిబ్రవరి 17 (ప్రజా జ్యోతి ):**
స్థానిక వరంగల్ ఖమ్మం నల్లగొండ ఎమ్మెల్సీ ఎన్నికల లో భాగంగా నియోజకవర్గంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఉపాధ్యాయులు ఎవరు కూడా పాఠశాల వేళల్లోకాని బయట కానీ ఎన్నికల ప్రచారాలలో పాల్గొనవద్దని స్థానిక తాసిల్దార్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం రాయపర్తి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో వరంగల్ ,ఖమ్మం ,నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో భాగంగా రాయపర్తి మండలం ఉపాధ్యాయ సంఘం నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ పాఠశాల వేళ్ళల్లో గాని బయటకాని ఉపాధ్యాయు లు ఎవరు కూడా ఎన్నికల ప్రచారం చేయవద్దని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘిక రాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్ ఎంఈఓ రంగయ్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు పాల్గొన్నారు.